# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

14.11.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 141 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana










# డిసెంబర్ 6 టార్గెట్




- 32 కార్లతో దిల్లీలో పేలుళ్లకు ఉగ్రవాదుల పథకం
- బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకార కుట్ర
- అల్- అల్-ఫలాహ్ యూనివర్సిటీలోనే పథక రచన
- దిల్లీ పేలుడు కేసులో దిగ్భ్రాంతి కొల్పే వాస్తవాలు
- దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు.

మిగతా 4 లో

## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి
అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం



2

ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు.

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ
మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్
సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం

02



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది.

## నేడు జూబ్లీహిల్స్ ఫలితాలు

2

జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు



## టెట్ నోటిఫికేషన్ విడుదల

.. వివరాలు 2లో



## టెట్ పాస్ కావాల్సిందే

ప్రభుత్వ టీచర్లకు స్పష్టం చేసిన ప్రభుత్వం

.. వివరాలు 2లో

## కౌంటర్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హైకోర్టు

.. వివరాలు 2లో




# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయస్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి

మిగతా 2 లో

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం



సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి
కేంద్రానికి మరోమారు లేఖ రాసిని మంత్రి తుమ్మల

2

## జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుంది



- రియల్ ఎస్టేట్‌ను సర్వనాశనం చేశారు
- రూ.3.48వేల కోట్ల అప్పులతో ఆర్థిక అత్యాచారం
- సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ దాసోజు విమర్శలు

3

## పెరుగుతున్న చలి తీవ్రత



సిర్పూర్‌లో అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలు
అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

3





## మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

03

పరువునష్టం కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# నేడు జూబ్లీహిల్స్ ఫలితాలు

**హైదరాబాద్, నవంబర్ 13:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, నవంబర్ 13: తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల పక్రియ మొదలుకానుంది.

# బాలలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, నవంబర్ 13:** బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14 సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆ మహనీయుడిని స్మరించుకున్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని బాల బాలికలందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. బాలలను జాతి సంపదగా భావించి వారి మెరుగైన భవితవ్యానికి కృషి చేయాలన్న నెహ్రూ ఆకాంక్షల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులన్న నెహ్రూ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్యా రంగంలో మెరుగైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువుతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# ప్రభుత్వ టీచర్లు టెట్ పాస్ కావాల్సిందే

**హైదరాబాద్, నవంబర్ 13:** టీచర్లకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తెలంగాణలో ఇకపై సర్వీస్ టీచర్లు సైతం టెట్ క్వాలిఫై కావాల్సిందేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం శుక్రవారం జారీ చేయనుంది. దీంతో ఇకపై టీచర్లు సర్వీస్‌లో ఉండాలన్నా.. ప్రమోషన్లు పొందాలన్నా టెట్ క్వాల్గి÷ తప్పనిసరి అని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు టెట్ నిబంధనలను తెలంగాణ విద్యా శాఖ సవరణ చేసింది. 2009 తర్వాత నియమితులైన 30 వేల మంది టీచర్లకు ఈ నిబంధన వర్తించనుంది. రానున్న రెండేళ్లలో సర్వీసులో ఉన్న టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సిందేనన్నది సుస్పష్టం. మరోవైపు.. టెట్ నోటిఫికేషన్‌ను గురువారం తెలంగాణ విద్యా శాఖ విడుదల చేసింది. నవంబర్ 15వ తేదీ నుంచి ఈ దరఖాస్తులను అభ్యర్థుల నుండి స్వీకరిస్తారు. నవంబర్ 29వ తేదీతో ఈ దరఖాస్తులు స్వీకరణ ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. కాగా.. ఈ ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికే ఈ పరీక్షల ఫలితాలు.. జులై 22న వెల్లడయ్యాయి. తాజాగా గురువారం రెండో విడత టెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులంతా ఈ టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లంతా ఈ పరీక్ష పాస్ కావాల్సి ఉంది.

# కౌంటర్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం

## ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హైకోర్టు

**హైదరాబాద్, నవంబర్ 13:** తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు సీరియస్ అయింది. చాలా కేసుల్లో నిర్దేశిత గడువులోపు.. కౌంటర్ దాఖలు చేయడం లేదని ప్రభుత్వంపై మండిపడింది. వికారాబాద్ జిల్లాలో నేవీ రాడార్ స్టేషన్ కేసు విచారణ సందర్భంలో తెలంగాణ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణ డిసెంబర్ 12కు వాయిదా వేసిన హైకోర్టు.. డిసెంబర్ 12లోపు కౌంటర్ దాఖలు చేయకుంటే.. ప్రభుత్వానికి జరిమానా విధిస్తామని హైకోర్టు హెచ్చరించింది.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్


మొదటి పేజీ తరువాయి


రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లీలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు–భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా–భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.



# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

## కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి

## అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 13:** ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.



ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిథానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎ÷–లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

# అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

## సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి

## కేంద్రానికి మరోమారు లేఖ రాసిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, నవంబర్ 13:** సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. సంస్థలకు పంటల నాణ్యత సడలింపు ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు ఔంఈఇఅ, ఔఅఅఈ సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

# సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ

## మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్

## సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం

న్యూఢిల్లీ,నవంబర్ 13: తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
14 నవంబర్ 2025
కరీంనగర్



# జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుంది

## రూ.3.48వేల కోట్ల అప్పులతో ఆర్థిక అత్యాచారం

- రియల్ ఎస్టేట్‌ను సర్వనాశనం చేశారు
- సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 13:** ఎన్ని అక్రమాలు చేసినా జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. బైపోల్స్‌లో ఎంఐఎం కూడా అక్రమాలకు పాల్పడి కాంగ్రెస్‌కు సహకరించిందని ఆరోపించారు. పోలీసులు బోగస్ ఓటింగ్‌కు సహకరించటం ప్రత్యక్షంగా చూశామన్నారు. కాగ్ రిపోర్ట్ సీఎం రేవంత్ రెడ్డి బట్టలు విప్పేసిందన్నారు. అప్పులు భారీగా తెచ్చిన రేవంత్.. ఆర్థిక అత్యాచారానికి పాల్పడ్డారంటూ వ్యాఖ్యలు చేశారు. అనుభవం లేని ముఖ్యమంత్రి ఉంటే.. ఇంతకంటే ఏం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌ను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. హైడ్రా పేరుతో ఆర్ఆర్ టాక్స్‌తో దోపిడీ జరుగుతుందని ఆరోపణలు గుప్పించారు. రెండేళ్ళల్లో రూ.3.48వేల కోట్ల అప్పులు తెచ్చారన్నారు. పార్టీ ఫిరాయింపుల విచారణ సందర్భంగా సందర్శకులు, మీడియాపై నిషేధం సరికాదని అన్నారు. ఇది అసెంబ్లీ స్పీకర్, ముఖ్యమంత్రి రేవంత్ సొంత వ్యవహారం కాదని చెప్పుకొచ్చారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు ఉంది వ్యవహారం అంటూ కామెంట్స్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు , మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్సీలకు ప్రవేశాన్ని నిషేధించడం ఏంటని ప్రశ్నించారు. కేసు వాదిస్తున్న అడ్వకేట్లను సెల్ ఫోన్‌లు తీసుకురావద్దని హుకుం జారీ చేయటం సరికాదన్నారు. స్పీకర్ కార్యాలయం విడుదల చేసిన బులెటిన్ రాజ్యాంగ విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టులో ఫుల్ బెంచ్ వాదనలు జరిగినప్పుడు కూడా సెల్ ఫోన్లు అనుమతిస్తారని తెలిపారు. తక్షణమే బులెటిన్ ఎత్తి వేయాలని స్పీకర్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. ఫిరాయింపు విచారణను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రజలు ప్రత్యక్ష్యంగా వీక్షించే అవకాశమివ్వాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల వాదనల గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న చలి తీవ్రత

- సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



హైదరాబాద్/ఆదిలాబాద్, నవంబర్ 13: రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10-12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చలి తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటోంది. ÷ాష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

# హైదరాబాద్‌లో హై అలర్ట్



## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు

## పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 13:** భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా.. అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ÷ూగా... రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.

# నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

## ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా

## మరోమారు నితీశ్ సిఎం అయ్యేనా

**పాట్నా, నవంబర్ 13:** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఏ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్ కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్ క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్టాం÷-రగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ భారీ స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఓటింగ్ నిర్వహించగా రికార్డు స్థాయిలో 67.13 శాతం మేర పోలింగ్ జరిగింది. దీంతో, ప్రజాతీర్పుపై ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నేత తేజస్వీ యాదవ్ మాత్రం ఈ అంచనాలను కొట్టిపారేశారు.

# మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

## పరువునష్టం కేసు ఉపసహరించుకున్న నాగార్జున



**హైదరాబాద్,నవంబర్13:** తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య- సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్ అయిన నటుడు నాగార్జున పరువు నష్టం దావా కేసు వేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున. కాగా, ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అక్కినేని కుటుంబానికి రెండుసార్లు క్షమాపణ చెప్పారు మంత్రి కొండా సురేఖ. ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ ఎక్స్‌లో పోస్టు చేశారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

## విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి




**హైదరాబాద్, నవంబర్ 13:** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్-ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

# పూణె-బెంగుళూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొన్న కంటెయినర్

## దాదాపు 9మంది మృతి చెందినట్లు సమాచారం

**ముంబై,నవంబర్13 :** మహారాష్ట్రలో పుణె-బెంగళూరు జాతీయ రహదారిలోని నవలే వంతెనపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్.. ఎదురుగా వస్తున్న వాహనాలను వేగంగా ఢీ కొట్టంది. ఆ వెంటనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యధిక వేగంతో వస్తున్న కంటైనర్ ట్రక్.. నియంత్రణ కోల్పోయిందని పోలీసులు తెలిపారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు.. రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.


# చెట్టును ఢీకొట్టిన కారు: ఇద్దరుమృతి



**హన్మకొండ,నవంబర్13 :** కారు చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక పల్లికి చెందిన పార్శ సంపత్, హనుమకొండ జిల్లా పరకాల మండలానికి చెందిన బొంపల్లి కిషన్, వెంకటేశ్ , ఆత్మకూరుకు చెందిన చింతపట్ల మురళీకృష్ణలు కలిసి కారులో పరకాల నుంచి హనుమకొండ వైపు వెళ్తున్నారు. అర్ధరాత్రి సమయంలో కొత్తగట్టు శివారులో కారు అతివేగంగా వెళ్తూ రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పార్శ సంపత్, బొంపల్లి కిషన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన మురళీకృష్ణ, వెంకటేష్‌లను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, మృతదేహాలను మార్చురీకి తరలించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






సంపాదకీయం

# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ప్రమాదం!

భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డుకుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్‌వత్–ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్–ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# టార్గెట్ డిసెంబర్ 6

**32 కార్లతో వరుస పేలుళ్ల కోసం రెడీ అయిన ముష్కరులు**

**దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర**




**న్యూఢిల్లీ, నవంబర్ 13:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్–ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. నిందితులు సుమారు రూ. 26 లక్షల నిధిని సేకరించినట్లు సమాచారం. ఈ నిధులను పోగు చేసిన అనుమానితుల్లో డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ నిధులను ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేందుకు ప్రధానంగా డాక్టర్ ఉమర్ నబీ ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఉన్నత విద్యావంతులు, వైట్‌కాలర్ ఉద్యోగులు ఉగ్ర కుట్రలో భాగం కావడాన్ని కేంద్ర ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి.

# పేలుడు ఘటనలో 13కు చేరిన మృతుల సంఖ్య

**చికిత్స పొందుతూ మరొకరు మృతి**



**న్యూఢిల్లీ, నవంబర్13 :** దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మరణించారు. దీంతో పేలుడు ఘటనలో మ–రణించిన వారి సంఖ్య 13కి పెరిగింది. సోమవారం సాయంత్రం ఢిల్లీలోని చారిత్రక కట్టడం ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. సాయంత్రం 7 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు జరిగింది. ఈ ఘటనలో అక్కడికక్కడే తొమ్మిది మంది మరణించారు. మరో 20 మంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. ఇప్పుడు మరో వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మిగతావారికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# ఢిల్లీలో మరోమారు పేలుడు శబ్దం

**ఉలిక్కిపడ్డ మహిపాల్‌పూర్ ప్రాంత ప్రజలు**

**బస్సు టైర్ పేలినట్లు అధికారుల గుర్తింపు**

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** ఢిల్లీలో పేలుడు ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటనతో ఢిల్లీ వాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీ కుట్రకు ఉగ్రవాదులు ప్లాన్ చేశారని తేలడంతో నగర వాసులు భయంతో వణికిపోతున్నారు. ఈ క్రమంలో ఎలాంటి పేలుడు శబ్దం వినిపించినా ఉలిక్కి పడుతున్నారు. తాజాగా ఢిల్లీలో తాజాగా భారీ శబ్దం కలకలం రేపింది. గురువారం ఉదయం ఢిల్లీలోని మహిపాల్‌పూర్ ప్రాంతంలో రాడిసన్ హోటల్ సమీపంలో పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. మరోసారి పేలుడు జరిగిందని ఆందోళన చెందారు. అయితే, అది పేలుడు కాదని అధికారులు తేల్చారు. ఆ శబ్దం బస్సు టైర్ పేలడం వల్ల వచ్చిందిగా తేల్చారు. ఢిల్లీ అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 'మహిపాల్‌పూర్ ప్రాంతంలో రాడిసన్ హోటల్ సమీపంలో భారీ శబ్దం వచ్చిందంటూ అగ్నిమాపక శాఖకు ఉదయం 9:18 గంటలకు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన అధికారులు, సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, ఆ శబ్దం టైరు పేలడం వల్ల వచ్చింది. పేలుడు కాదు' అని తెలిపారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



# మూడో కారు కోసం దర్యాప్తు ముమ్మరం

**ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారు స్వాధీనం**

**కారు నడిపిన వ్యక్తి ఫహీమ్ అరెస్ట్**

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** ఢిల్లీ పేలుడు కేసులో తాజాగా మరో అరెస్ట్ చోటు చేసుకుంది. పేలుడు కేసులో ప్రధాన అనుమానితుడైన డాక్టర్ ఉమర్ ఉన్ నబీకి సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న డీఎల్10సీకే0458 అనే ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. హర్యానాలోని ఖండవలి గ్రామంలో బుధవారం కనుగొన్నారు. అయితే, ఆ కారును అక్కడ పార్క్ చేసిన వ్యక్తిని ఫరీదాబాద్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. అతడిని ఫహీమ్‌గా గుర్తించారు. ఈ మేరకు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా తెలిసింది. మరోవైపు ఎర్రకోట వద్ద పేలుడుతో సంబంధం ఉన్న మూడో కారు కోసం దర్యాప్తు సంస్థలు వేట కొనసాగిస్తున్నాయి. సోమవారం సాయంత్రం తెలుపు రంగు హుందయ్ ఐ20 కారుతో డాక్టర్ ఉమర్ నబీ ఆత్మాహుతి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఉగ్రకుట్ర కోసం మూడు కార్లు వాడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును ఫరీదాబాద్‌లో గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మూడో కారు మారుతీ బ్రీజా కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. ఆ కారు ఆచూకీ చిక్కడం లేదు. నిందితులు ఆ మూడో కారును తప్పించుకోవడం కోసం వాడాలని భావించి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు సంస్థలకు చెందిన బృందాలు ఆ కారు కోసం వేట కొనసాగిస్తున్నాయి. మారుతీ బ్రీజా కారును గుర్తించేందుకు ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంతో పాటు సమీప రాష్ట్రాల్లోనూ పోలీసులు వెతుకుతున్నారు.

# ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

**అల్‌ఖైదాతో సంబంధం ఉన్న బంగ్లాదేశీయుల గుర్తింపు**




**న్యూఢిల్లీ, నవంబర్ 13:** జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం ఐదు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. అల్ ఖైదా గుజరాత్ ఉగ్రవాద కుట్రలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల ప్రమేయం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లోని దాదాపు పది చోట్ల ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. పశ్చిమ బెంగాల్, త్రిపుర, మేఘాలయ, హర్యానా, గుజరాత్‌లలో అనుమానితులు, వారి సహచరులకు సంబంధించిన స్థలాల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు చేసినట్లుగా ఎన్ఐఏ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ కేసు 2023లో నమోదైంది. నలుగురు బంగ్లాదేశ్ జాతీయులు మొహమ్మద్ సోజిబ్ మియాన్, మున్నా ఖలీద్ అన్సారీ, అజ్రుల్ ఇస్లాం, అబ్దుల్ లతీఫ్ పేర్లు ఇందులో ఉన్నాయి. నిందితులు ఫేక్ ఐడీలను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. వారికి నిషేధిత అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో సంబంధం కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని అల్–ఖైదా కార్యకర్తలకు నిధులు సేకరించడం, బదిలీ చేసినట్లుగా తేలింది. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. ఎన్ఐఏ నవంబర్ 10, 2023న అహ్మదాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో మహారాష్ట్ర యాంటీ–టెర్రరిజం స్క్వాడ్ నిషేధిత ఉగ్రవాద సంస్థలు అల్–ఖైదా, భారత ఉపఖండంలోని అల్–ఖైదాతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ పుణెలికు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేసింది. ఏటీఎస్ థానేకు చెందిన ఓ ఉపాధ్యాయుడిని ప్రశ్నించింది. అక్టోబర్ 27న ఏటీఎస్ 37 ఏళ్ల జుబైర్ హంగర్గేకర్‌ను అరెస్టు చేసింది. అతను నిషేధిత సంస్థలతో సంబంధం కలిగి ఉన్నాడని, రాడికలైజేషన్ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని ఆరోపణలున్నాయి. దర్యాప్తులో ఏటీఎస్ అతని పాత్రతో పాటు పాకిస్తానీ కాంటాక్ట్ నంబర్‌ను గుర్తించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శుక్రవారం 14 నవంబర్ 2025 కరీంనగర్


# జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో డఫోడిల్స్ విద్యార్థుల ప్రతిభ



- జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో 1వ, 4వ స్థానాలు
- రాష్ట్ర స్థాయికి ఎంపికైన వరంగల్ జిల్లాలో ఏకైక పాఠశాల
- డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్‌అభినందన

**నేటి సాక్షి, నర్సంపేట :** ఏ అడ్డంకి వచ్చినా వెనక్కి తగ్గకండి.. పరీక్షల్లో, జీవితంలో, లక్ష్య సాధనలో వివేకానంద స్ఫూర్తి మనకు మార్గదర్శకం కావాలి అని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోతన ఆడిటోరియంలో స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జరిగిన యువజన ఉత్సవాల్లో డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటారు. మొత్తం 128 ప్రాజెక్టుల్లో డఫోడిల్స్ విద్యార్థులు మొదటి, నాల్గో స్థానం సాధించడం విశేషం. అంతేకాక, రాష్ట్ర స్థాయికి ఎంపికైన వరంగల్ జిల్లాలో ఏకైక పాఠశాల ప్రాజెక్ట్‌గా నిలిచినా నర్సంపేట లోని డఫోడిల్స్ పాఠశాల మరోసారి తన కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసిస్తూ కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలలో ముందుకు వెళ్లే దృఢసంకల్పం కలిగి ఉండాలి. చదువుతో పాటు పరిశోధన, క్రీడలు, సేవా భావం ఉంటే మన దేశం అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది అని వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ఈ తరహా విద్యార్థులు మన సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు. విజయం ఒక్కరోజులో రాదు, దానికి వెనుక కష్టపాటు, మార్గదర్శకత్వం, నిబద్ధత తప్పనిసరి. డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు ఈ మూడు లక్షణాలను తమ ప్రాజెక్ట్ ద్వారా అద్భుతంగా చూపించారు అని అన్నారు. డఫోడిల్స్ పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ అందిస్తున్న సౌకర్యాలు ప్రశంసనీయమైనవి. విద్యార్థులను పరిశోధనాత్మక దిశగా నడిపిన సైన్స్ ఉపాధ్యాయుడు సాయి కిరణ్ మార్గదర్శకత్వం అత్యంత ప్రశంసనీయం. ఇలాంటి ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థులు ఖచ్చితంగా రాష్ట్ర, జాతీయ ఉన్నత స్థాయిలో రాణిస్తారు అని ఈ విజయానికి కారణమైన విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. వారు తయారుచేసిన ప్రాజెక్ట్ వినూత్నత, లోతైన ఆలోచనతో న్యాయనిర్ణేతల మన్ననలు పొందింది అంటూ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, యువజన, క్రీడల అధికారి అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి, సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్, రాజేందర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.










## జ్యోతిష్మతి విద్యార్థిని హర్షితకు మూడు గోల్డ్ మెడల్స్

### అభినందించిన చైర్మన్ సాగర్ రావు..

### లక్ష రూపాయల ప్రోత్సాహం అందజేత..



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ స్థాయిలో జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బీ టెక్ సీఎస్ఈ ఎన్నం హర్షిత మూడు బంగారు పతకాలు సాధించింది. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు విద్యార్థినిని అభినందించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహం అందించారు. ఇక్కడ విద్యార్థిని హర్షిత మాట్లాడుతూ.. క్రమశిక్షణకు కళాశాల పెట్టింది పేరనీ, అధ్యాపకుల శిక్షణలో పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చునన్నారు. తన విజయం వెనుక నిలిచిన తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల చైర్మన్ సాగర్ రావు సర్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు ఉన్నాయనీ, వాటిని సద్వినియోగం చేసుకొని రాణించాలని తన జూనియర్స్ కి సూచించారు.

### 'జ్యోతిష్మతి' సిగలో 11బంగారు పతకాలు..

జేఎన్టీయూ హైదరాబాద్ నుంచి తమ కళాశాలకు చెందిన విద్యార్థిని హర్షిని 3 బంగారు పతకాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు చైర్మన్ సాగర్ రావు. ఇప్పటికే 8బంగారు పతకాలు ఉండగా, వీటితో ఆ సంఖ్య 11కు చేరిందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ రాకున్నా.. ఫైనాన్షియల్గా ఎన్ని కష్టాలున్నా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఎళ్లవేలలా కృషి చేస్తున్నానని చెప్పారు. జేఎన్టీయూ హైదరాబాద్ 14వ స్నాతకోత్సవంలో భాగంగా 2021%-%25 అకడమిక్ ఇయర్కుగానూ విద్యార్థిని హర్షిత మ్యాథ్స్ టాపర్గా మొదటి మెడల్, బీటెక్ సీఎస్ఈ జేఎన్టీయూ హెచ్ నుంచి బెస్ట్ ఔట్ గోయింగ్ విద్యార్థిగా రెండో మెడల్, జేఎన్టీయూ అనుబంధ కళాశాలల నుంచి బీటెక్ సీఎస్ఈలో మొదటి ర్యాంకు పొందిన విద్యార్థిగా మూడో గోల్డ్ మెడల్ సాధించడం తమ కళాశాలకెంతో గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జే సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ టీ అనిల్ కుమార్, డీన్ డా. పీకే వైశాలి తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి



**నేటి సాక్షి, మద్దూరు:** మద్దూరు మున్సిపాలిటీ పరిధిలో 'ఇందిరమ్మ ఇండ్ల' నిర్మాణం వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ లబ్ధిదారులను కోరారు. గురువారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా, కమిషనర్ శ్రీకాంత్ స్వయంగా రేణివాట్ల మరియు రాళ్లబై గ్రామాలలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. త్వరితగతిన తమ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని, ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన లబ్ధిదారులకు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయితే పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



భారతదేశంలో 'మద్యం' ధరలపై ఎప్పటికప్పుడు వినియోగదారులు చర్చించుకుంటూ వస్తున్నారు. ఒక బాటిల్ 'బీర్' తయారీకి గాను నిజానికి రూ.30 మాత్రమే ఖర్చు అవుతుందనేది ఆశ్చర్యకరమైన వాస్తవం. కానీ వినియోగదారుడి చేతికి అది చేరే వరకు రూ.180 అవుతోంది. ఇందులో ఉత్పత్తి ఖర్చు కన్నా పన్నులు, లైసెన్స్ ఫీజులు, మద్యపానంపై ప్రభుత్వా లు వేసే అదనపు సుంకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అంటే, మొత్తం ధరలో 80 శాతం కంటే ఎక్కువ భాగం పన్నులు, రవాణా ఖర్చులు, రిటైలర్ల లాభాలే. ఈ విధానం వల్లే 'మద్యం' ప్రభుత్వాలకు 'బంగారు గుడ్లు' పెట్టే బాతు లాంటిదైపోయింది. సాధారణ వినియోగదారుడికి మాత్రం 'ఒక బీర్ - మూడింతల ధర' అనే భారం తప్పడం లేదు.! అందుకే గోవాలో ఒక బీర్ 70-100 రూపాయలకే దొరికితే, తెలంగాణలో మాత్రం రూ.180కి తగ్గదు.అదే గ్రామీణ ప్రాంతాల్లో 'బెల్ట్ షాప్'లో కొనుక్కుని తాగాలంటే మరో రూ.20 అదనంగా చెల్లించాల్సిందే.! తెలంగాణలో బీర్ వినియోగం ఏటా కోట్ల కేసులకి చేరుకుంటూ, గత 10 ఏళ్లలో రాష్ట్ర ఖజానాకు లక్షల కోట్ల రూపాయలు సమకూర్చి పెట్టిందంటే అతిశయోక్తి కాదు.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



# 'బీర్' బలుడు!

- ప్రభుత్వానికి 'ఊపిరి'పోస్తున్న 'మందు'బాబులు
- నిజానికి 'బీర్' ఒరిజనల్ 'ఖర్చు' రూ.30.లు మాత్రమే.!
- 'తయారీదారు' నుంచి 'తాగేవాడి' వరకు 'పన్ను'ల గొలుసు
- 'మందు'లో నిండా ముంచుతున్న సర్కారు
- ఏటా రూ.35-40 వేల కోట్ల 'ఆదాయం' తెచ్చిపెడుతున్న 'మద్యం'
- ఇందులో మేజర్ వాటా 'బీర్'బాటిల్లదే.!

## అసలు ధర ఎక్కడ - పన్నులు ఎక్కడ.!

'చారాణా కోడికి -బారాణా మసాలా..' అన్నట్టుంది ఈ బీర్ ముచ్చట.నిజానికి బీర్ తయారు చేయడానికి పెద్దగా ఖర్చు ఉ ండదు. ఒక్క బాటిల్‌కు మద్యం ద్రవ్యం, బాటిల్, ప్యాకేజింగ్ కలిపి 30%-%40 రూపాయలు సరిపోతాయి. కానీ వినియోగదారు చెల్లించేది దాదాపు 6 రెట్లు ఎక్కువ. ఎందుకంటే పన్నులే ప్రధాన భారం. ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్, స్పెషల్ సీసీ ట్యాక్స్, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు అన్నీ కలిపి ఒక బాటిల్ మీదే 100 రూపాయలకు పైగా అదనంగా పడతాయి. దాంతో చివరికి మనం తాగేది బీర్ కన్నా ఎక్కువగా ట్యాక్సులే అన్నమాట.!

## రాష్ట్రాల వారీగా ధరల్లో తేడా

గోవాలో చవకగా బీర్ దొరుకుతుంది. అక్కడ ఒక బాటిల్ 60-80 రూపాయలకే దొరుకుతుంది. కర్ణాటక, తెలంగాణలో అదే బాటిల్ ధర 150-180 రూపాయలు. మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానాలో 120-150 రేంజ్‌లో ఉంటే, పంజాబ్, చండీగఢ్‌లో కొంత తక్కువగా లభిస్తుంది. అంటే పన్ను ఎక్కడ ఎక్కువగా ఉందో అక్కడ ధరలు రెట్టింపు. అందుకే గోవా టూరిస్టులు బీర్ చవకగా తాగేస్తుంటే, తెలంగాణ వాసులు ఒక్క బాటిల్‌కే రూ.180-200 పెట్టాల్సి వస్తోంది.దీనికి కారణం పన్నుల వ్యవస్థ.రాష్ట్రాల వద్ద వ్యత్యాసంగా చెప్పొచ్చు.దేశంలో మద్యం పన్నులు ప్రతి రాష్ట్రం వేరువేరుగా విధిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మద్యం సరఫరా ప్రభుత్వం-ప్రత్యక్షంగా నిర్వహిస్తే, పన్నుల భాగం ఎక్కువగా ఉంటుంది.ఒక 'ట్యాక్సెస్ ఆన్ లిక్కర్ బై స్టేట్ ఇన్ ఇండియా' అనే విశ్లేషణ ప్రకారం, ఉత్తర్ ప్రదేశ్‌లో మద్యం పన్ను ఎంఆర్పి ఆధారంగా సుమారు 69% గా ఉంటుంది. తమిళనాడులో 58% కర్ణాటక లో 52.80% కేరళ లో 52.50% వంటి తేడాలున్నట్లు స్పష్టమవుతోంది.

**అంటే ఒక బీర్ మీద రూ. 100 ధర ఉంటే దీనిలో పన్నులు రూ.52-69 వరకు ఉండొచ్చు.ఇక 'గోవా'లో బీర్ రూ.100 ఉంటే తెలంగాణలో రూ.180-250 ఉంది..అదే గోవా పక్కనే ఉన్న కర్నాటకలో రూ.305 లు ఉంది.ఇక తెలంగాణలో కొన్ని బ్రాండ్లపై ధరలు ఇటీవల పెంచబడ్డాయి.కాగా, కర్నాటక ప్రభుత్వం ఇటీవల బీర్ మరియు సహజ మద్యాల (ఐఎంఎల్) ధరలను 5% పెంచినట్లు ప్రకటించారు.ఈ తేడాలు 'వినియోగదారుడి' చెవిన పడనే పడవన్నది వాస్తవం.**



## ఎక్కడ ఎక్కువ బీర్ తాగుతారు.?


దేశవ్యాప్తంగా చూస్తే గోవా, కేరళ, పంజాబ్ రాష్ట్రాలు బీర్ వినియోగంలో టాప్‌లో ఉన్నాయి. గోవాలో టూరిస్టులు రాత్రింబవళ్లు తాగుతారు. తెలంగాణలో కూడా బీర్ వినియోగం భారీగానే ఉ ందంటున్నారు.ఒక పత్రిక రిపోర్ట్ ప్రకారం, రాష్ట్రంలో ఒకే ఏడాదికి 6 కోట్ల కేసుల బీర్ అమ్ముడవుతుందని అంచనా. అంటే 70 కోట్ల బాటిల్స్ వరకు తాగేస్తున్నారని అర్థం. లీటర్లలో లెక్కపెడితే ఏటా 20 కోట్ల లీటర్లకు పైగానే బీర్ వినియోగం జరుగుతోంది.ఇక దేశ వ్యాప్తంగా 'బీర్-మద్యం' వినియోగ ధోరణులను పరిశీలిస్తే పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.దేశంలో మద్యం వినియోగ స్థాయిలు చాలా రాష్ట్రాల్లో విభిన్నంగా ఉంటాయి. ఎన్‌ఎఫ్‌ఎస్-5 అధ్యయనం ప్రకారం, పురుషుల్లో సుమారు 19% శాతం మద్యానికి అలవాటు ఉన్నారని చెబుతోంది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కుటుంబాల మద్య వినియోగ వ్యయం దేశ మధ్యలో అత్యధికంగా ఉన్నట్లు ఎన్ఐపిఈపి అధ్యయనం వెల్లడించింది. తెలంగాణలో 2022-23లో సగటున ఒకవ్యక్తి తీసుకునే మద్య వ్యయం రూ.1,623 అని పేర్కొన్నారు, ఆంధ్రప్రదేశ్ లో రూ.1,306. ఈ వర్గీకరణలో ఉత్తర్ ప్రదేశ్ అత్యల్ప మద్య ఖర్చు కలిగిన రాష్ట్రంగా కనిపిస్తుంది. గ్లోబల్ దృష్టిలో చూస్తే, భారతదేశంలో మద్యం వినియోగంలో స్పిరిట్స్ (ద్రాక్షారసాలు) ఎక్కువ భాగంగా ఉంటాయని 'మనీ కంట్రోల్-ఆల్కాహాల్' విశ్లేషణలో తెలిపింది. బీర్ తక్కువ భాగాన్ని ఆక్రమిస్తుంది. అయితే, బీర్ మార్కెట్ క్రమంగా పెరుగుతూ ఉంది. 'ఇండియా'స్ బీర్ మార్కెట్ ఈజ్ గ్రోయింగ్ స్టడీలీ' అనే నివేదిక ప్రకారం, 2023లో ఇండియాలో 345 మిలియన్ కేస్‌లు బీర్ వినియోగమయ్యాయి. అది క్రమంగా ఏటేటా పెరుగుతూనే ఉందని 'సర్వే' నివేదికలు చెబుతున్నాయి.

## దేశవ్యాప్తంగా 3 వినియోగ కేంద్రాలు

'బీర్' ఇప్పటికీ ప్రత్యేక ప్రధాన రహదారి కాకపోయినా, దాని వినియోగం నేపథ్యంగా కొనసాగుతోంది.భారతదేశంలోని మూడు ప్రధాన మద్య వినియోగ హాట్ స్పాట్లుగా విభజించారు. 'తూర్పు-ఉత్తర'.. తూర్పు-పెనిన్సులా (ఛత్తీస్గఢ్, ఒడిస్సా, జార్ఖండ్, తెలంగాణ).. మరియు దక్షిణ రాష్ట్రాలు (తమిళ్‌నాడు, కేరళ) అని ఒక పరిశోధన పేర్కొంది. అందులో 'తెలంగాణ -ఛత్తీస్గఢ్' వంటి రాష్ట్రాల్లో మద్యం వినియోగం తక్కువ కాకుండా, మధ్యస్థాయిలో ఎక్కువగా ఉన్నట్లు గుర్తించబడింది.

## తెలంగాణలో ప్రత్యేక పరిస్థితి

తెలంగాణను కొన్ని వార్తాపత్రికలు 'దేశంలోని అతిపెద్ద బీర్ వినియోగ రాష్ట్రం'గా పేర్కొంటున్నాయి. అయితే ఇది అధికారిక గణాంకాలతో పూర్తిగా నిర్ధారించబడలేదని చెప్పాలి. 'తెలంగాణ ప్రభుత్వం' ఇటీవల బీర్ ధరలను పెంచే అనుమతి ఇచ్చింది.ఇది రాష్ట్రంలోని మద్యం ఆదాయాన్ని పెంచే ఒక చర్య. ఈ పెంపు 'ఎవఙఅవఎవఅ ఖఅత్వస దీతీవషవతీఙవం' తో జరిగిన చర్చలకు ఫలితంగా వచ్చింది. తెలంగాణలో బీర్ సరఫరా మరియు ధర నియంత్రణ ప్రభుత్వ రంగం ఆధీనంలో ఉండే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్పటికప్పుడు అనుమతించే ధరలు రూ. 290%-%315 మధ్యగా ఉన్నాయని వర్గాలు పేర్కొంటున్నాయి. దీనివల్ల ప్రభుత్వం, బ్రూయింగ్ సంస్థలు, వినియోగదారుల మధ్య చొరబడి 'మందుబాబు'ల జేబుదొంగగా అవతరించాయని చెప్పకతప్పదు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో మద్యపానపు ఆదాయం ప్రభుత్వ బడ్జెట్‌లో కీలక వనరుగా మారింది. ఈ విపత్కర పరిస్థితిలో తెలంగాణ ఒక 'బీర్ హాబ్'గా కూడా చెప్పబడే స్థితికి వచ్చిందనే ప్రచారం జరుగుతోంది.




## మారుతున్న మద్యం వాణిజ్యం - బీర్ మార్కెట్ వృద్ధి

భారతదేశంలో బీర్ మార్కెట్ వేగవంతంగా ఎదుగుతున్నది. 2023లో 345 మిలియన్ కేస్ లు విక్రయించబడగా ..అది ఏటేటా పెరుగుతూ వస్తోంది.ఈ వృద్ధికి మధ్యతరగతి ఆదాయము పెరగడం, నగరీకరణ, జీవనశైలి మార్పులు ముఖ్య కారణాలుగా చెప్పుకోవచ్చు.టియర్-2, టియర్-3 నగరాల్లో ప్రీమియం బీర్ డిమాండ్ భిన్నంగా పెరుగుతోంది. ఇక, ఎపార్టమెంట్, వర్క్‌ఫ్రం హోమ్ వంటి విధానాలు మద్య వినియోగ స్వభావాన్ని కొంత ప్రభావితం చేస్తున్నాయి.బ్రూయర్లు కొత్త మిక్స్‌డ్ పానీయాల మీద దృష్టి పెడుతున్నారని కూడా పరిశోధనలు సూచిస్తున్నాయి.కానీ, పన్నుల నియంత్రణ విధానాలు ఈ వృద్ధిని కొన్ని రాష్ట్రాల్లో పరిమితం చేస్తున్నాయి.కొన్ని పరిశ్రమ వర్గాలు 'పన్నుల తగ్గింపు లేదా స్థిర ధర విధానాల'ను కోరుతూ వినియోగదారులకు స్వచ్ఛమైన ధరలు రావాలి అని అంటున్నాయి.భవిష్యత్ దిశగా, ప్రభుత్వాలు మద్యపాన రంగంలో సమతుల్య విధానాలు తీసుకుంటే వినియోగదారులకు, పరిశ్రమలకు, ప్రభుత్వాలకు లాభాలు ఉండొచ్చంటున్నారు.అయితే, ఈ మార్పులకు సమయాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే మద్యం పై సామాజిక, ఆర్థిక, ఆరోగ్య పరమైన ప్రభావాలూ ఉ ంటాయి.

## తెలంగాణలో గత 10 ఏళ్ల ఎక్సైజ్ ఆదాయం

2015-16లో మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన రాబడి ₹12,706 కోట్లు సమకూరినట్టు అధికారిక సమాచారం.2016-17లో ₹14,184 కోట్లు వస్తే..2017-18లో ₹17,594 కోట్లు.. 2018-19లో ₹20,859 కోట్లు.. 2019-20లో ₹27,288 కోట్లు..2020-21లో కూడా దాదాపు ₹27,288 కోట్లు..2021-22లో ₹30,783 కోట్లు..2022-23లో ₹35,145 కోట్ల వరకు పెరిగింది అంటున్నారు.ఇదే క్రమంలో 23-24, 24-25 ఏడాది లెక్కలు అధికారికంగా వెల్లడించకపోయినా అది 10-15% ఆదాయం అదనంగా సమకూరి ఉంటుందని ఎక్సైజ్ అధికారులు చూచాయగా పేర్కొంటున్నారు.

## ప్రతి వ్యక్తికి సగటు వినియోగం ఎంతంటే

ఒక అంచనా ప్రకారం తెలంగాణలో ప్రతి వ్యక్తి ఏటా సగటుగా 11 లీటర్ల బీర్ తాగుతున్నారని రిపోర్టులు చెబుతున్నాయి. అంటే రాష్ట్ర జనాభా 4 కోట్లకు పైగా ఉంటే, దాదాపు 40%-%45 కోట్ల లీటర్లు వినియోగం అవుతున్నట్లే. ఇంత పెద్ద వినియోగం ఉ న్నందుకే ప్రభుత్వ ఖజానాకు కూడా వేల కోట్లు రాబడిగా వస్తున్నాయి.

## ప్రభుత్వ లాభాలే లక్ష్యం

తెలంగాణ ప్రభుత్వానికి మద్యం అమ్మకాలే అతిపెద్ద ఆదాయ వనరు. ఒక్క ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ద్వారానే సంవత్సరానికి 30%-%40 వేల కోట్లు వస్తున్నాయి. అందుకే ప్రభుత్వాలు ప్రతి ఏడాది పాలసీలను మార్చి మద్యం అమ్మకాలను పెంచే మార్గాలు చూస్తూనే ఉంటాయి. ధరలు తగ్గించడం చాలా అరుదు.

## ప్రజల జేబుకు భారమే.!

ఒక బీర్ ప్రియుడు వారానికి 5 బాటిల్స్ తాగితే నెలకి 3,500 రూపాయలు ఖర్చవుతుంది. ఆలోపులో సగం కంటే ఎక్కువ పన్నులే. అంటే మనం తాగే ప్రతి సిప్‌లో బీర్ కంటే పన్ను ఎక్కువ అన్నమాట.! అసలు బీర్ ధర కేవలం 30 రూపాయలే అయినా, పన్నులు, లాభాలు కలిపి 180కి పెరుగుతుంది. తెలంగాణలో గత పది సంవత్సరాల్లో బీర్ అమ్మకాలు కోట్ల కేసులకు చేరుకొని, రాష్ట్ర ఖజానాకు లక్షల కోట్ల రూపాయలు 'బీర్' రూపంలో 'ధార'పోస్తున్నాయని చెప్పొచ్చు!



# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..

శుక్రవారం 14 నవంబర్ 2025 కరీంనగర్






# నేటి నుంచి సౌతాఫ్రికాతో తొలిటెస్ట్

## జట్టులోకి తిరిగి వచ్చిన పంత్

**న్యూఢిల్లీ :** దాదాపు నాలుగు నెలల విరామం అనంతరం టీమ్ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తున్నాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో పంత్ కాలికి గాయమైన విషయం తెలిసిందే. ఎముక విరగడంతో అతడు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే పంత్ బెంగళూరు వేదికగా సౌతాఫ్రికా ఏ జట్టుతో భారత్ ఏ జట్టు తలపడిన మ్యాచ్ ద్వారా తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు. అలాగే శుక్రవారం నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో గాయం తర్వాత తిరిగి మైదానంలోకి రావడం అనుకున్నంత తేలిక కాదని రిషబ్ పంత్ అన్నాడు. ఆ వీడియోను బీసీసీఐ పోస్ట్ చేసింది. 'గాయం తర్వాత పునరాగమనం చేయడం అంత తేలిక కాదు. కానీ దేవుడు చాలా దయగలవాడు. ఆయన చాలాసార్లు నన్ను ఆశీర్వదించాడు. అలాగే ఈసారి కూడా దేవుడు నన్ను కరుణించాడు. తిరిగి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. గాయం నుంచి కోలుకొనే సమయంలో నా తల్లిదండ్రులు, కుటుంబం, అందరూ నాకు మద్దతుగా నిలిచారు' అని పంత్ అన్నాడు. 'నేను నా నియంత్రణలో ఉన్న విషయాల మీదే దృష్టిపెట్టగలను. అదృష్టం అనేది మన చేతుల్లో ఉండదు. కాబట్టి నేను దాని గురించి ఆలోచించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. మనకు నచ్చే పనులనే చేస్తూ ఉండాలి. ఏ పని చేసినా ఆస్వాదిస్తూ చేయాలి. దానికోసం 100 శాతం ఎఫర్ట్స్ పెట్టాలి' అని రిషబ్ పంత్ పేర్కొన్నాడు.

# కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్

## సత్తా చాటుతామన్న స్పిన్నర్ కేశవమహరాజ్




**న్యూఢిల్లీ :** ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. కోల్‌కతా వేదికగా భారత్, దక్షిణాఫ్రికాల మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14న, గువాహటి వేదికగా రెండో టెస్ట్ నవంబర్ 22న ప్రారంభం కానున్నాయి. దక్షిణాఫ్రికా గత 15 సంవత్సరాలుగా భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవలేదు. ఇటీవల ఆ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించింది. టెస్ట్ సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకుంది. ఈనేపథ్యంలో భారత్‌లో ఎలాగైనా సత్తా చాటాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోందని, ఆ జట్టు కీలక స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అంటున్నాడు. 'భారత్‌లో భారత్‌ను ఓడించాలని మేమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మాకు తెలుసు.. ఈ టూర్ చాలా కఠినమైనదని. భారత్‌లో ఆడటం మాకు పెద్ద పరీక్షే. అయినా మమ్మల్ని మేం నిరూపించుకోవడానికి ఇదో అద్భుత అవకాశం. పాకిస్థాన్‌లో ఉన్నట్లుగా ఇక్కడ పూర్తి స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ ఉంటుందని నేను అనుకోవడం లేదు. భారత్‌లో మంచి పిచ్‌లుంటాయి. ఆట సాగుతున్నకొద్దీ వాటి స్వభావాలు మారుతుండొచ్చు' అని కేశవ్ మహరాజ్ అన్నాడు. 'వెస్టిండీస్ సిరీస్‌లో కూడా మంచి పిచ్‌ల మీదే మ్యాచ్‌లు జరిగాయి. ఆట నాలుగు నుంచి అయిదు రోజుల వరకు సాగింది. అలాగే టీమ్ఇండియా అద్భుతమైన జట్టు. వారు క్రికెట్‌లో ఎంతో దూరం ప్రయాణించారు. వెస్టిండీస్ సిరీస్‌ను చూసి.. ఇప్పుడు కూడా మంచి పిచ్‌లే ఉంటాయనుకుంటున్నా' అని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. 'అలాగే మేం పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్ స్ఫూర్తితో భారత్‌లో అడుగుపెట్టాం. టాస్‌తో సంబంధం లేకుండా మేం విజయం కోసం పోరాడాం. గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎలాంటి పోరాటపటిమ కనబరిచామో.. ఇప్పుడు కూడా అదే తోవలో ముందుకుసాగుతున్నాం' అని కేశవ్ మహరాజ్ పేర్కొన్నాడు.

# ఐపీఎల్ వేలంపై ఉత్కంఠకు తెర

## అబుదాబి వేదికగా డిసెంబర్ 16న వేలం




ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రిటెన్షన్ గడువుకు ముందే వేలం తేదీ, వేదికలు ఖరారయ్యాయి. ఊహించినట్టుగానే ఈసారి కూడా గల్ఫ్ దేశంలోనే యాక్షన్‌కు ఐపీఎల్ పాలక మండలి ఆమోదం తెలిపింది. గత రెండు సీజన్లకు విదేశాల్లోనే వేలం పాట నిర్వహించారు. ఈసారి కూడా అదే ఆనవాయితీని కొనసాగించింది ఐపీఎల్ కార్యవర్గం. ఫ్రాంచైజీ యజమానులు సైతం ఓకే అనడంతో అబుదాబీలో డిసెంబర్ 16వ తేదిన క్రికెటర్లపై నోట్ల వర్షం కురువనుంది. పదిహేడో సీజన్ వేలం దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరిగాయి. 19వ సీజన్ మినీ వేలం అబుధాబీలో నిర్వహిస్తారనే వార్తలు వినిపించాయి. ఇదే వేదికను ఖరారు చేసిన విషయాన్నిముందుగానే ఫ్రాంచైజీ యజమానులకు నిర్వాహకులు చెప్పారు. అయితే.. ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ లేదా బీసీసీఐ అధికారికంగా ప్రకటన చేయడమే తరువాయి అనుకుంటుండా.. డేట్, వెన్యూ ఫిక్స్ అనే వార్త వచ్చేసింది. నవంబర్ 15 సాయంత్ర వరకూ రిటెన్షన్ జాబితాను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంది. ఐపీఎల్ వేలం తేదీ రావడంతో రికార్డు ధర పలికేదుఎవరు? ఏ జట్టు ఎవరిని కొటుంది? ఎవరిని వదిలేస్తుంది? అనే చర్చలు జోరందుకోనున్నాయి. ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరించేందుకు ఫ్రాంచైజీలు కసరత్తు షురూ చేయనున్నాయి. గత సీజన్‌లో రిషభ్ పంత్ రూ.27 కోట్లతో అత్యధిక ధర పలుకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్, అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ కొనగా.. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది. ఈసారి వెంకటేశ్‌ను కోల్‌కతా వదులుకోవడం ఖాయమని తెలుస్తోంది. అలానే.. పలువురు స్టార్ ఆటగాళ్లు కూడా వేలంలోకి వచ్చే అవకాశముంది.

# కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా షేన్ వాట్సన్

## జట్టుతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి



**కోల్‌కతా:** ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్‌ను కేకేఆర్ జట్టులోకి తీసుకుంది. మాజీ ఆల్‌రౌండర్ కేకేఆర్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం వెల్లడించింది. ఆస్ట్రేలియా తరఫున 59 టెస్టులు, 190 వన్డేలు, 58 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్.. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280 కంటే ఎక్కువ వికెట్లు పడగొట్టాడు. వాట్సన్ 2007, 2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలకపాత్ర పోషించాడు. 2008 నుంచి 2020 వరకు ఐపీఎల్‌లో పలు జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్‌లో 145 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక వాట్సన్ ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌లో కోచ్, మెటర్ పాత్రలు పోషించాడు. కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేకేఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్ ఫ్యామిలీలోకి స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు. అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ ఇటీవల హెడ్‌కోచ్‌గా నియమించింది. ముంబయి మాజీ ఆల్ రౌండర్ అయిన నాయర్‌కు కేకేఆర్‌తో చాలా రోజులుగా అనుబంధం ఉన్నది. అయితే, ఐపీఎల్ 2025లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండగా.. కేకేఆర్ జట్టును బలోపేతం చేయాలని భావిస్తుంది. కేకేఆర్ గత సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచుల్లో కేవలం ఐదింట్లో గెలిచింది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది.

# టెస్ట్ ఫార్మాట్ అంటేనూ ఇష్టం

## మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్



**చెన్నై:** తొలిసారిగా.. మహిళల వన్డే ప్రపంచకప్‌ను టీమ్ఇండియా ఇటీవలే సొంతం చేసుకున్నది. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించింది. ఈ నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ కౌర్‌ను చెన్నైలోని ఓ స్కూలు యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు ఆమెతో కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో వారు ఆమెను 'విరాట్ కోహ్లీ .. ఎంఎస్ ధోని .. వీరిలో మీ ఫేవరెట్ ఎవరు?' అని ప్రశ్నించారు. దానికి ఆమె 'ఎంఎస్ ధోని నా ఫేవరెట్ క్రికెటర్' అని బదులిచ్చింది. అలాగే తనకు టీమ్ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్ఫూర్తిదాయకమని వెల్లడించింది. 'ఏ ఫార్మాట్ క్రికెట్ అంటే ఇష్టం?' అని విద్యార్థులు మరో ప్రశ్న సంధించారు. 'నాకు టెస్ట్ ఫార్మాట్ అంటే ఇష్టం' అని హర్మన్ సమధానమిచ్చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జీవితంలో ఎదగడానికి, బాలికలు కష్టపడాలని సూచించింది. ఉమెన్స్ క్రికెట్ పురోగతిపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. 'ప్రస్తుతం ప్రజలు క్రికెట్ గురించే మాట్లాడుతున్నారు. వారు మహిళల క్రికెట్, పురుషుల క్రికెట్ అంటూ.. లింగభేదం చూపించడం లేదు. ఇది ఎంతో ఆనందదాయకమైన పరిణామం. అలాగే క్రికెట్ చూస్తున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది. స్టేడియాలు కూడా జనాలతో నిండిపోతున్నాయి. ఇది గర్వించదగ్గ విషయం' అని హర్మన్ ప్రీత్‌కౌర్ ఆనందం వ్యక్తంచేశారు. మహిళల వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై టీమ్ఇండియా 52 పరుగులతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో షెఫాలీవర్మ అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ రాణించింది. బ్యాటింగ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసిన ఆమె, బౌలింగ్‌లో కీలకమైన సమయంలో 2 వికెట్లు తీసి టీమ్ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించింది. అనూహ్యంగా షెఫాలీ వర్మను బౌలింగ్‌కు దింపిన హర్మన్ ప్రీత్ కౌర్.. కెప్టెన్సీలో తన అభిమాన క్రికెటర్ ఎంఎస్ ధోని బాటలోనే నడిచి ప్రత్యర్థులను విస్మయానికి గురి చేసింది. ఈ టోర్నీలో హర్మన్ అటు బ్యాటర్‌గానూ, ఇటు కెప్టెన్‌గానూ రాణించింది.


# సౌతాఫ్రికాతో అనధికార వన్డే

## భారత్ ముందు 286 పరుగుల లక్ష్యం

దక్షిణాఫ్రికా ఏ జట్టుతో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మొదటి అనధికార వన్డేలో భారత్ ఇన్నింగ్స్ కొనసాగుతోంది. 286 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్-ఏ 10 ఓవర్లు ముగిసే సరికి ఒక వికెట్ కోల్పోయి.. 64 పరుగులు చేసింది. ఫోర్టన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి అభిషేక్ శర్మ (33; 32 బంతుల్లో పెవిలియన్‌కు చేరాడు. రుతురాజ్ గైక్వాడ్ (31), రియాన్ పరాగ్ (0) ఇన్నింగ్స్ నిర్మిస్తున్నారు. భారత్-ఏ జట్టుతో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న అనధికార వన్డేలో దక్షిణాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 285 పరుగులు చేసింది. డెలానో (90; 105 బంతుల్లో డియాన్ ఫారెస్టర్ (77; 83 బంతుల్లో ఫోర్టన్ (59; 56 బంతుల్లో అర్ధశతకాలు సాధించారు. మ్యాచ్ ప్రారంభంలో టాప్ ఆర్డర్‌ను భారత్ బౌలర్లు కుప్పకూల్చారు. కేవలం 11.2 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టారు. అప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు 53 పరుగులు మాత్రమే. అయితే డయాన్, డెలానో, బ్జోర్న్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. దీంతో ఆ జట్టు మంచి స్కోరే చేసింది. భారత్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా చెరో 2 వికెట్లు పడగొట్టగా.. ప్రసిద్ధ్ కృష్ణ, నిషాంత్, రియాన్ పరాగ్, నీతశ్ రెడ్డి తలో వికెట్ తీశారు.

# చెలరేగిపోతున్న లక్ష్యసేన్

## సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు




**టోక్యో :** ఈ సీజన్‌లో చెలరేగిపోతున్న లక్ష్యసేన్ జపాన్‌లో తనఫామ్ చూపిస్తున్నాడు. కుమమొటో మాస్టర్స్ లో క్వార్టర్స్ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో అతడు సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు చేశాడు. మరో భారత ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్ కథ రెండో రౌండ్‌లోనే ముగిసింది. వరుస సెట్లలో విఫలమైన అతడు చేతిలో కంగుతిన్నాడు. క్వార్టర్స్‌లో అడుగుపెట్టడం ద్వారా పురుషుల సింగిల్స్‌లో భారత పతకం ఆశలను లక్ష్యసేన్ సజీవంగా ఉంచాడు. ఏడోసీడ్ అయిన లక్ష్యసేన్ కుమమొటో మాస్టర్స్‌లో తన తడాఖా చూపించాడు. తొలి రౌండ్ నుంచి దుమ్మురేపుతున్న భారత షట్లర్ ప్రీ క్వార్టర్స్‌లో జియా హెంగ్ జాసన్( సింగపూర్)ను మట్టికరిపించాడు. 39 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు సేన్. తొలి సెట్‌ను 21-13తో అలవోకగా గెలుచుకున్న అతడు.. రెండో సెట్‌ను సైతం 21-11తో సొంతం చేసుకున్నాడు. సెమీస్ బెర్తు కోసం 2021 వరల్డ్ ఛాంపియన్ లేహ్ కీన్ యెవ్‌తో లక్ష్యసేన్ తలపడనున్నాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




## దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

**దకేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్**

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.



## ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం

**దర్శకుడు రాజమౌళి వీడియో ప్రకటన**


ప్రిన్స్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఎసెస్ఎంబి సినిమాకు సంబంధించిన ఈవెంట్ ఉంటుందా ఉండదా? అనే చర్చ రెండు రోజులుగా జరుగుతోంది. వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టుకుని జియో హాట్ స్టార్ తో ఈ ఈవెంట్ ను రాజమౌళి బృందం ఎ÷-లాన్ చేసింది. నవంబర్ 15వ తేదీకి ఈ మూవీపై హైప్ పెంచుతూ ఒక్కో పాత్రను పరిచయం చేస్తూ వస్తోంది. ఇప్పటికే శ్రుతీహాసన్ పాడిన పాటను రివీల్ చేసిన టీమ్, తాజాగా ప్రియాంక చోప్రా లుక్ ను సైతం విడుదల చేసింది. ఇదిలా ఉంటే... ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ నేపథ్యంలో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఉండకపోవచ్చుననే ప్రచారం రెండు రోజులుగా జరుగుతోంది. దీనికి రాజమౌళి తెర దించారు. ఖచ్చితంగా ఈ వేడుక ఉంటుందని హామీ ఇచ్చారు. కాకపోతే... ఇది పబ్లిక్ ఫంక్షన్ కాదని, కేవలం ఆహ్వానితులకు మాత్రమే అక్కడ ప్రవేశం ఉంటుందని, రామోజీ ఫిల్మ్ సిటీకి ఎవరు ఏ మార్గం గుండా రావాల్సి ఉంటుందనే విషయంలో రాజమౌళి ఓ వీడియో ద్వారా వివరించారు. పోలీసు శాఖ విధించిన ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని తాము కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు రాజమౌళి తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు, పెద్ద వారికి ఈ ఈవెంట్ లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. వారంతా జియో హాట్ స్టార్ లో చూసి ఆనందించవచ్చని చెప్పారు. రామోజీ ఫిల్మ్ సిటీ మెయిన్ గెట్ ను నవంబర్ 15వ తేదీ మూసి వేస్తున్నారని, దానికి ముందు, దాని తర్వాత ఉన్న మార్గాల ద్వారా ఈవెంట్ కు ఆహ్వానితులు రావాల్సి ఉంటుందని, వీలైనంత ముందుగా వస్తే మంచిదని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు క్రమశిక్షణతో మెలగకపోతే కార్యక్రమం రద్దు అయ్యే ఛాన్స్ కూడా ఉందని రాజమౌళి పరోక్షంగా హెచ్చరించారు. సో... మహేశ్ బాబు అభిమానులు, సినిమాను ప్రేమించే వారు ఏ రీతిన ఈ కార్యక్రమంలో పాల్గొని, ఏ స్థాయిలో దీనిని విజయ వంతం చేస్తారో చూడాలి.

## దర్శకత్వం చేస్తానంటున్న రానా



నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.







## నాని, రామ్‌చరణ్‌లతో దుల్కర్ పోటీ

**ముగ్గురు సినిమాలు వచ్చే ఏడాదికి విడుదల**

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని వివిధ భాషల్లో తమకంటూ సెఫరేటు ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు టాలీవుడ్ యాక్టర్లు రాంచరణ్, నాని, మాలీవుడ్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. యాక్టింగ్‌కు సంబంధించి ఈ ముగ్గురిలో ఎవరి స్టైల్ వారిదే.. ఈ స్టార్ హీరోల సినిమాలు ఒకేసారి బరిలోకి దిగితే ఎలా ఉంటుంది. అవును ఇప్పుడు ఆ వార్తే ఒకటి ఫిలింనగర్ సర్కిల్ లో రౌండప్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ నటించిన కాంత 14న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసిందే. దుల్కర్ సల్మాన్ మరోవైపు పవన్ సాదినేని డైరెక్షన్‌లో ఆకాశంలో ఒక తార సినిమాలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా రాంచరణ్, నాని ప్రాజెక్టులతో కలిసి 2026లో విడుదల కానుందంటూ వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్. ఈ మూవీ శ్రీరామ నవమి కానుకగా 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న ఆకాశంలో ఒక తార కూడా ఇదే సీజన్‌లో విడుదలకు రెడీ అవుతుందట. ఒకవేళ ఇదే నిజమైతే రాంచరణ్, నాని నుంచి దుల్కర్ సల్మాన్‌కు గట్టి పోటీ ఉండబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆకాశంలో ఒక తార చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తుండగా.. శృతిహాసన్ కీలక పాత్రలో నటిస్తోంది. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ లాంటి లీడింగ్ బ్యానర్లపై తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది. ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# జర్నలిస్టుల సంరక్షణ చట్టం అమలు చేయాలి

- జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందజేయాలి
- జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయలు, సంక్షేమ ఫలాలు అందించాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కోరారు. ఈ సందర్భంగా గురువారం జగిత్యాలలో కిషన్ రెడ్డి, శ్రీనివాస్ లు మాట్లాడుతూ తెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడీటేషన్లు వెంటనే ఇవ్వాలని, ప్రతి మూడు నెలలకోసారి పొడిగించకుండా వెంటనే అక్రిడీటేషన్ కమిటీలను నియమించి జనవరి మొదటి రోజున కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు.రైల్వే పాసులను పునరుద్దరించాలని, హెల్త్ కార్డులివ్వాలని,కోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేయకుండా జగిత్యాల జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా జిల్లా కలెక్టర్ కూ ఆదేశాలు ఇవ్వాలని కిషన్ రెడ్డి, శ్రీనివాస్ లు కోరారు.ఇటీవల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలనీ వారు ప్రభుత్వానికి విన్నవించారు. జర్నలిస్టులకూ ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందించేలా ముఖ్యమంత్రి, మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లాలోని ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు చొరవ చూపాలని కిషన్ రెడ్డి, శ్రీనివాస్ లు కోరారు.

# పేదల పాలిటి పెన్నిధి.. ముఖ్యమంత్రి సహాయ నిధి



- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు
- 18 మంది బాధితులకు సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎంపీ దగ్గుమళ్ళ

**నేటి సాక్షి చిత్తూరు నవంబర్ 13 :** ముఖ్యమంత్రి సహాయ నిధి.. పేదల పాలిట పెన్నిధిగా నిలుస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఆపదలో ఉన్న ఆప్తులకు ఈ విధంగా ఆపన్న హస్తాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. పేదలకు చేయూతనివ్వడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన తెలియజేశారు.చిత్తూరులోని పార్లమెంటు కార్యాలయంలో గురువారం సుమారు 18 మంది బాధితులకు 10,89,041 రూపాయల చెక్కులను విడి విడిగా అందించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఇప్పటికే ఎంతోమంది ఆప్తులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తోడ్పాటునందించడం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. తాజాగా సుమారు 18 మంది బాధితులకు విడి విడిగా 10,89,041 రూపాయల చెక్కులను అందించి, వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడం సంతృప్తినిచ్చిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతిగా పనిచేస్తూ.., వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలో నడుస్తూ.. తాను కూడా ప్రజాసేవే పరమావధిగా భావించి,.. తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ఈ సందర్భంగా వివరించారు. చెక్కులు అందుకున్న బాధితులు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అపోలోలో "ఏఐ ఇన్ హెల్త్‌కేర్" మాడ్యూల్ ప్రారంభం

## వైద్య విద్యలో నూతన దిశగా అపోలో అడుగు





**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, నవంబర్ 13:** వైద్యరంగ భవిష్యత్తు కృత్రిమ మేధస్సు దిశగా పయనిస్తున్న ఈ సమయంలో ది అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్), చిత్తూరు వైద్య విద్యలో కొత్త దశకు నాంది పలికింది. 2025 బ్యాచ్ వైద్య విద్యార్థుల కోసం 'ఏఐ ఇన్ హెల్త్‌కేర్' పేరుతో ప్రత్యేక మాడ్యూల్‌ను ప్రారంభించింది.స్థానిక మురకంబట్టులోని ఏఐఎంఎస్ఆర్ పరిపాలన భవనంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సాంగీతా రెడ్డి వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ... "కృత్రిమ మేధస్సు ఆధారిత ఆరోగ్య సంరక్షణ వేగంగా విస్తరిస్తోంది. ఈ పరిణామానికి నాయకత్వం వహించడం అపోలో లక్ష్యం" అని ఆమె అన్నారు. మైక్రోసాఫ్ట్‌తో కలిసి డిసెంబర్‌లో 'డాక్టర్ కో-పైలెట్' కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు వెల్లడించిన ఆమె, ఇది వైద్యుల క్లీనికల్ నిర్ణయాలను వేగంగా, ఖచ్చితంగా తీసుకు నేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. "భారతదేశం వంటి దేశంలో సుస్థిర ఆరోగ్య సంరక్షణకు డేటా ఆధారిత నిర్ణయాలు, టెక్నాలజీ విస్తరణ అత్యవ సరమని, త్వరలో రెండు కొత్త క్యాన్సర్ గుర్తింపు కేంద్రాలు కూడా ప్రారంభించనున్నాం," అని పేర్కొన్నారు. ది అపోలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వినోద్ భట్ మాట్లాడుతూ, "అపోలో ఎల్లప్పుడూ విద్యా నాణ్యత, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తుంది. ఏఐ ఇన్ హెల్త్‌కేర్ మాడ్యుల్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టి, డేటా ఆధారిత నిర్ణయ సామర్థ్యం, రోగి సంరక్షణలో సమర్థత పెరుగుతాయి" అని అన్నారు. మెడికల్ సైన్స్ అనేది ఖచ్చితమైన శాస్త్రం కాదని.. ప్రతి రోగి స్థితి, జన్యు సంబంధాలను బట్టి చికిత్స మారుతుంటుంది. విద్యార్థులు ఏఐని అర్థం చేసుకుని దాన్ని సృజనాత్మకంగా ఉపయోగించాలి" అని సూచించారు.అపోలో హాస్పిటల్స్ సీఈఓ శివరామకృష్ణన్ వి., వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ – ఏఐ భవిష్యత్తును నిర్వచించే శక్తి. ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. మైక్రోసాఫ్ట్ కూడా పోర్చుగల్ దేశంలో బహుళ బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. ఇది ఏఐ ప్రభావం ఎంత విస్తృతమో తెలియజేస్తుంది," అని ఆయన అన్నారు. వైద్యులు, ఏఐ కలసి పనిచేస్తే ఆరోగ్య సేవలు మరింత ఖచ్చితమైనవి, వేగవంతమైనవి అవుతాయి. భవిష్యత్తులో మెడిసిన్‌తో పాటు నర్సింగ్, అలైడ్ హెల్త్ సైన్సెస్ తదితర విభాగాల్లో కూడా ఏఐ మాడ్యూల్‌లను ప్రవేశపెట్టనున్నాం," అని ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో అపోలో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అశీష్ శర్మ, ఎఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్, అసోసియేట్ డీన్లు డా. రమ్యా రామకృష్ణన్, డా. ఉషా అదిగా, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం "ఎఐఇన్ హెల్త్ కేర్ " పై మొదటి లెక్చర్ ప్రారంభమైంది.

# బీడీ కార్మికుల హామిని వెంటనే అమలు చేయాలి



**నేటి సాక్షి, నారాయణపేట నవంబర్ 13 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం మరికల్ సమ్మద్ కారానా దగ్గర తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు పి.అరుణ్ కుమార్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేటప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ,కాంగ్రెస్ మేనిఫెస్టోలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది బీడీ కార్మికులందరికీ ఇప్పుడు ఇస్తున్న 2016/- రూపాయలు నుంచి 4000/- రూపాయలకి పెంచుతానని హామీ ఇచ్చి ఎన్నికలో గెలిచి ఇప్పటికి రెండు సంవత్సరాలు గడిచిన పెంచకపోవడం శోచనీయమన్నారు. పిఎఫ్ తో సంబంధం లేకుండా బీడీ చేసే ప్రతి వర్కర్‌కు పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బీడీ కార్మిక వర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం రావడం కోసం ప్రజల్ని , రైతుల్ని, నిరు ద్యోగుల్ని , ఉద్యోగులను మోసగించినట్లే బీడీ కార్మికులకు నష్టం కలిగించారన్నారు. కనీస వేతనాల చట్టాన్ని పెరుగుతున్న ధరలు కనుగుణంగా సవరించాలని, పిఎఫ్ చట్టాన్ని ప్రతి బీడీ కార్మికునికి వర్తింపచేయాలని , పిఎఫ్ చేర్పులు ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందడం, చనిపోయిన వారికి పెన్షన్ పొందడం తదితర విషయాలపై పిఎఫ్ కార్మికులకు సరళంగా అందించే పద్ధతి తయారు చేయాలని డిమాండ్ చేశారు. పోగాకు నిషేధ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి బీడీ పరిశ్రమ దివాళి తీయడానికి కుట్రను రాష్ట్ర ప్రభుత్వ అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీడీ పింఛన్ పెంచని యెడల భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సబేర,రామేశ్వరమ్మ, జానకమ్మ, రాబియా, రజియా, జాఫర్ బి, ప్యారి, మాస్మా , మంజుల, సాజిద, షాహిన్ , ఖాజా హుస్సేన్ , బలరాం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ..

## గన్నేరువరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మ్యాదరి శ్రీనివాస్



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ) :** టి యు డబ్ల్యూ జే ఐ జే యు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల లలిత శ్రీనివాస్ గార్ల కూతురు వివాహము శుభం ఏసి గార్డెన్ లో జరిగింది గాండ్ల శ్రీనివాస్ కూతురు శ్రీ రమణి సాయి కుమార్ రెడ్డి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన గన్నేరువరం టి యు డబ్ల్యూ జే ఐ జే యు, గన్నేరువరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మ్యాదరి శ్రీనివాస్ ఈసీ మెంబర్ బూర తిరుపతి సభ్యులు బుర్ర అంజయ్య గౌడ్ బుర్ర కోటేశ్వర్ గౌడ్ బుర్ర రాజ్ కోటి గౌడ్ తెల్ల రవీందర్ బద్దం రమణారెడ్డి బూట్ల శ్రీనివాస్ సుమన్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు

# ఎలిగండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

## పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 13 :** నారాయణపేట జిల్లాలోని మండల పరిధిలోని ఏలిగండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి లబ్ధిదారులకు ప్రెసిడెంట్లు అందజేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు ఎస్, సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో గురువారం నాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నబీ సాబ్, మరియు సీనియర్ నాయకులు హనుమంతు చిన్న బాలు, చాకలి చిన్న రాయుడు నర్సింలు,సురేందర్ గౌడ్, రామ కృష్ణ రెడ్డి,టైసన్ రఘు,రమేష్ శ్రీను ఎర్రన్న, హనుమంతు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 13 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణం లో రూ, 48కోట్ల బడ్జెట్ తో నూతనంగా నిర్మిస్తున్న 150 పడకల ఆసుపత్రిని గురువారం సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. పనుల పురోగతి పై అక్కడి అధికారులను, ఇంజనీర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి త్వరలో ప్రజలకు అందుబాటులో కి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## ధారూర్ మెథడిస్ట్ జాతరలో బాంబ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి.**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా, ధారూర్ గ్రామంలో నవంబర్ 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగనున్న ప్రసిద్ధ మెథడిస్ట్ జాతరకు వచ్చే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు, ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ రోజు జిల్లా బాంబ్ డిటెక్టివ్ & డిస్పోజల్ టీమ్ డాగ్ స్క్వాడ్ టీమ్ అధికారులు జాతర ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి భద్రతను పటిష్టం చేయడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## క్రీడల స్థలం పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 13 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండల కేంద్రం లో నిర్మించ తలపెట్టిన స్టేడియం కోసం స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. పోలీస్ క్వార్టర్స్ దగ్గర ఉన్న 3 ఎకరాలతో పాటు ఇంకా అదనంగా స్థలాన్ని చూడమని అధికారులని మంత్రి ఆదేశించారు. ఈ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని వారికి సూచించారు.

## ఘణంగా జాతీయ దేవాలయ ప్రవేశ ఉత్సవం

**ఎస్సీ కులాలకు అన్ని దేవాలయాలు ప్రవేశం కల్పించాలి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** సామజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ శ్యాం ప్రసాద్ జి పిలుపు మేరకు శ్రీ శాంతి ఆశ్రమం రేణుకాపురం పీఠాధిపాటి శ్రీ వేదాంత అనుభవానంద స్వామి తిరుపతి యం ఆర్ పల్లి లోని ధర్మక్షేత్రములో గురువారం సాయంత్రం జరిగిన జాతీయ దేవాలయ ప్రవేశ ఉత్సవం కార్యక్రమాన్ని సామజిక సమరసత వేదిక మరియు యస్సి ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో తిరుపతి జిల్లా అధ్యక్షులు సూర్య కిరణ్, మోమిడి లీలా కృష్ణ, కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, కట్టమంచి చంద్రబాబు, నందనవనం శ్రీనివాస్ మరియు ప్రజలు పాల్గొన్నారు. శ్రీ వేదాంత అనుభవానంద స్వామి మాట్లాడుతూ 1924-25సం" ల్లో వైకోం సత్యాగ్రహం 604 రోజుబు జరిగింది, 1931=32 గురవాయార్ సత్యాగ్రహము జరిగింది,ఈ రెండు ఉద్యమాలకు= టి,మాధవన్,కే,పి కెశవ మీనన్,కేలప్పన్ ,ఇ,వి,రామస్వామి నాయక్ వంటి అన్ని కులాలకు చెందిన వారు పాల్గొన్నారు, =12 నవంబరు 1936న తిరువాన్కూర్ మహరాజు శ్రీ చితిర తిరునాళ్ బలరామ వర్మ అందరికీ దేవాలయ ప్రవేశం కల్పిస్తూ ప్రకటన చేశారు, 12 నవంబరు 1936 లో తిరువాన్కూర్ మహరాజు చేసిన సానుకూల ప్రకటన చారిత్రాత్మక మైనది కనుక 12 నవంబరును దేవాలయ ప్రవేశ దినోత్సవముగా నిర్వహిస్తున్నారు.

## అండర్ బ్రిడ్జ్‌కు అదనపు యాక్సెస్ రోడ్డుకు రైల్వేశాఖ ఆమోదం

- **తిరుపతి, రేణిగుంట రోడ్డుపై రైల్వే గేటు నంబర్ 107 వద్ద రోడ్ అండర్ బ్రిడ్జ్‌కు అదనపు యాక్సెస్ రోడ్డుకు రైల్వేశాఖ ఆమోదం**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కృషి ఫలితంగా తిరుపతి-రేణిగుంట ప్రధాన రహదారిపై రైల్వే గేటు నంబర్ 107 వద్ద నిర్మిస్తున్న రోడ్ అండర్ బ్రిడ్జి నుండి తిరుపతి వైపుకు మాత్రమే యాక్సెస్ రోడ్డు ఉండగా ఇందుకు అదనంగా ఎడమ వైపుకు వైపుకు అనగా రేణిగుంట వైపు యాక్సెస్ రోడ్డును ఏర్పాటు చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే నుంచి ఆమోదం లభించింది. తిరుపతి నగర విస్తరణతో ట్రాఫిక్ భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జ్‌కు పాత హీరోహెూండా షోరూం వద్ద రైల్వే గేట్ నంబర్ 107 వైపు మాత్రమే యాక్సెస్ ఉండటంతో భవిష్యత్తులో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ముందుచూపుతో ఎంపీ గురుమూర్తి గుర్తించారు. అందుకే కాటన్ మిల్ గేట్ నంబర్ 108 వైపుగా కూడా అదనపు యాక్సెస్ రోడ్డు అవసరమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ గారికి లేఖ రాశారు. ఎంపీ ప్రతిపాదనపై రైల్వే శాఖ సాధ్యాసాధ్యాల పరిశీలన జరిపి యాక్సెస్ రోడ్డు ఏర్పాటు సాధ్యమని తేల్చింది. ఈ మేరకు రైల్వే జీఎం ఎంపీకి లేఖ ద్వారా సమాచారం అందించారు. ఈ నిర్ణయంతో తిరుపతి-రేణిగుంట మార్గం నుండి మంగళం, లీలామహల్ సర్కిల్ వైపుకు వాహనాలు సులభంగా వెళ్లే అవకాశం కలుగుతుందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి ని కలిసిన కలివి వనం సినిమా దర్శకుడు



- **మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని - కలిసిన కలివి వనం సినిమా దర్శకుడు రాజనరేంద్ర**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కలివి వనం సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి రాజ్ నరేంద్ర ని శాలువతో సన్మానించారు.

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ**

పర్యావరణం కాపాడాలని కాన్సెప్ట్ తో సినిమా తీయడం అభినదనీయం ఇలాంటి కాన్సెప్ట్ సినిమాలకు 50% రాయితీ ప్రభుత్వం కల్పించాలి. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతిని ఏ విధంగా పరిరక్షింప చేయాలని భావంతోని కలిపి వనం అనే సినిమా తీయడం దర్శకుడు రాజ్ నరేంద్రను అభినందించవలిసిన విషయం. సమాజం అనేది పర్యావరణం తోని ముడిపడి ఉందని చెప్పక తప్పదు ప్రస్తుతం పెరిగిపోతున్నటువంటి కాలుష్యం రకరకాల కాలుష్యం నివారింపు చేయడానికి ప్రకృతి పర్యావరణం పరిరక్షణ అవసరం. ఒకప్పుడు అడవులు గాని గుట్టలు గాని ప్రకృతి మనకు పరిణవిస్తుండే మారుతున్న పరిస్థితులు కాలానికి అనుగుణంగా అటవీ సంపదను హరించడం ఒకవైపు ఇంకోవైపు పర్యావరణ ప్రధానంగా గుట్టలు ఉంటేనే వాటిపై చెట్లు ఉంటాయి మట్టి కొరకు గుట్టలను త్రవ్వి తీయడం ముఖ్యంగా మన జగిత్యాల జిల్లా కేంద్రం తీసుకుంటే జగిత్యాల జిల్లా కేంద్రానికి నలువైపులా ప్రకృతి రమణీయంగా గుట్టలతో నిండి ఉంటుండే అలాంటిది గుట్టలు మట్టి కోసం తవ్వడంతో చెట్లు వృక్షాలు నిర్వీర్యం అవుతున్నాయి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చెట్లు గుట్టలు చెరువులు అన్యక్రాంతం కాకుండా కాపాడుతున్న క్షేత్ర స్థాయిలో పరిరక్షణ కావడం లేదు. దర్శకుడు రాజ్ నరేంద్ర ఇలాంటి కాన్సెప్ట్ తీసుకొని పర్యావరణం పై సినిమా రూపకంగా చూపించడం హృదయ పూర్వక అభినందించ విషయం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఈ లాంటి సినిమాలకు 50% రాయితీ ఇవ్వాలని కోరారు.

## ఘనంగా కార్తీక వన సమారాధన కార్యక్రమం

- **డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కార్తీక వన సమారాధన కార్యక్రమం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురుకుప్పం :** మండలంలోని డాక్టర్ వై.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసీ, ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. అన్నపూర్ణ శారద ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులు చేసిన సమష్టి కృషిని అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన, సామూహిక చైతన్యం పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక,అధ్యాపకేత్ర బృందం, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వనసమారాధన సందర్భంగా భక్తి శ్రద్ధలతో చెట్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి కార్యక్రమంలో భక్తి గీతాలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.ఏ.సి.భరణి నాథ్ రెడ్డి విద్యార్థులకు మరియు అధ్యాపక అధ్యాపకేత్ర బృందానికి అల్పాహారం విందు ఏర్పాటు చేసినందుకుగాను కళాశాల తరఫున అందరూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఈ రోజు ఎంతో ఉత్సాహంగా గడిపి, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించారు. మొత్తం కార్యక్రమం ఆనందభరితంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో లేఖ రచన పోటీలు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల ) :** భారత తపాల శాఖ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి లేఖరచన పోటీ- 2025-26 దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 8, 2025 నుంచి డిసెంబర్ 8, 2025 వరకు జరుగనుంది. ఈ సంవత్సరం పోటీ థీమ్ నా ఆదర్శ వ్యక్తికి లేఖ డిజిటల్ యుగంలో చేతిరాత పద్ధతి తగ్గిపోతున్న నేపథ్యంలో, పిల్లలు మరియు యువతలో చేతిరాత రాయాలనే అలవాటు, బావ వ్యక్తీకరణ, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టబడింది. లేఖ రాయడం వ్యక్తిత్వ వికాసం, ఆలోచనా శైలి, బావోద్వేగ వ్యక్తీకరణకు గొప్ప పునాది అని నిపుణులు సూచిస్తున్న విషయం తెలిసిందే.

**పోటీ విశేషాలు:**

పాటిలో భారత దేశ పౌరులందరూ పాల్గొనవచ్చు, లేఖ తెలుగు / హిందీ / ఇంగ్లీష్ / ప్రాంతీయ భాషల్లో ఎవ్వరైనా రాయవచ్చు, వయస్సు ఆధారంగా 2 గ్రూపులు: %ఆ%) 18 సంవత్సరాల లోపు. %ఆఆ%) 18 సంవత్సరాల పైబడిన వారు. ప్రతి గ్రూపులో: ఇన్లాండ్ లెటర్ కార్డు వర్గం, ఇన్వెలోపే వర్గంగా రెండు కెటగిరీలుగా పోటీ జరుగుతుంది.

**లేఖ రాస్తున్నప్పుడు పాటించవలసిన నిబంధనలు**

లేఖలు తప్పనిసరిగా చేతితో రాయాలి, టైప్ చేయబడినవి అంగీకరించబడవు. ఎ4 పీవర్ల పై గరిష్టంగా 1000 పదాలు, లేదా ఇన్లాండ్ లెటర్ కార్డులో 500 పదాలు లోపుగా రాయాలి. పాల్గొనే వారు లేఖ

**చివర ఇలా పేర్కొనాలి:**

"నేను 01-01-2025 నాటికి 18 సంవత్సరాల లోపు/పైబడినవాడిని అని ధృవీకరిస్తున్నాను."

**బహుమతులు: స్థాయి**

మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి రాష్ట్ర / సర్కిల్ స్థాయి 25,000,10,000 5,000 జాతీయ స్థాయి 50,000, 25,000,10,000 ప్రతి కేటగిరీలో పై బహుమతులు ఇవ్వబడతాయి. పాల్గొనదలచిన వారు తమ లేఖను సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, తిరుపతి డివిజన్, తిరుపతి-517 501 చిరునామా రాసి పోస్టు చేయాలి. లేఖలు పంపుటకు చివరి తేదీ: డిసెంబర్ 8, 2025,

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
14 నవంబర్ 2025


# ఇసుక రవాణా అనుమతులపై భారీ అవకతవకలు

- **మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం లో ఇసుక రవాణా అనుమతులపై భారీ అవకతవకలు..!**
- **ఇసుక రవాణా అనుమతి కూపన్ కు రూ.2000 వసూలు..? స్టాంప్ ముద్రకు రూ.500 అదనంగా..!**



**నేటి సాక్షి మహబూబాబా ద్ (భూక్యా రవి నాయక్) నవంబర్ 13 :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక రవాణా అనుమతుల పేరుతో పెద్దఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగుచూస్తున్నాయి. స్థానిక ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు చెబుతున్న వివరాల ప్రకారం ం అధికార అనుమతులు ఉన్నప్పటికీ, ఒక కూపన్ కోసం రూ. 2000 వసూలు చేస్తున్నారని, అదనంగా అదే పత్రంపై స్టాంప్ ముద్ర వేయడానికి రూ. 500 ఇవ్వకపోతే ఫైల్‌ను ముందుకు కదపడం లేదని ఆరోపిస్తున్నారు. "అనుమతులు ఉన్నవారినే ఇంత వసూలు చేస్తే, అక్రమంగా ఇసుక తరలించేవారిని ఊహించుకోండి" %–% స్థానికుల ఆవేదన ఇసుక రవాణా కోసం సరైన మార్గంలో అనుమతి తీసుకునే ప్రయత్నం చేసినవారికి ఇలా చెల్లని వసూళ్లు జరగడం వల్ల, చాలా మంది అధికార మార్గం కాకుండా అక్రమ మార్గాన్ని ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని డ్రైవర్లు చెబుతున్నారు. ఇదే సమయంలో, తహసీల్దార్ కార్యాలయంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే వీడియో, ఫోటో ఆధారాలు కూడా కొంతమంది ప్రజలు సేకరించినట్టు సమాచారం.

### ప్రజల వేదనకు స్పందన లేకపోవడంపై ఆగ్రహం

స్థానిక ప్రజలు మరియు ట్రాక్టర్ యజమానులు పలుమార్లు ఈ అవకతవకల విషయాన్ని ఆర్‌డీవో, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ప్రతి రోజూ తాసిల్దార్ కార్యాలయంలో ఈ లావాదేవీలు బహిరంగంగానే జరుగుతున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది అవినీతి కాదా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### ఉన్నతాధికారుల తక్షణ విచారణ, చర్యలు కోరుతూ ప్రజల డిమాండ్

ఇసుక రవాణా అనుమతుల పేరుతో ప్రజల నుండి వసూలు చేస్తున్న ఈ అధికార దోపిడీపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా విజిలెన్స్ అధికారులు తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇసుక రవాణా విధానం పారదర్శకంగా ఉండేలా ఆన్లైన్ పద్ధతిని కచ్చితంగా అమలు చేయాలని, ఎవరైనా ఉద్యోగి లేదా మధ్యవర్తి డబ్బులు తీసుకుంటే వెంటనే సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న 2వ ఏఎన్ఎంలు

- **మూడు నెలలు గా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న 2వ ఏఎన్ఎంలు**



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 13 :** నారాయణపేట మండలంలోని వివిధ సబ్ సెంటర్లో పనిచేసే సెకండ్ ఏఎన్ఎం లకు గత మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని తీవ్ర ఆవేదన చెందారు సెకండ్ ఏఎన్ఎంలు కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద పది సబ్ సెంటర్లకు దగ్గర పని చేసే ఏఎన్ఎం లకు గత మూడు నెలల నుంచి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ కుటుంబాల పోషణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు, సబ్ సెంటర్లకు సంబంధించిన ప్రతి రికార్డులు రాయాలంటే దాదాపు ఒక్కొక్క ఏఎన్ఎం కు 30 రికార్డులు ఉంటాయి ఆ రికార్డులకు సంబంధించిన ఎలాంటి అమౌంటు రాలేదు ఇటు జీతాలు రాక ఇటు రెగ్యులర్ కాకా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు, సెంటర్ల కింద వెళ్లే విలేజ్ లకు చాలా గ్రామాలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని అప్పులు చేసి ఆటోలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసి పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు, సావిత్రమ్మ, అనురాధ, ఇందిరా, అరుణ, మాధవి తిరుపతమ్మ, సుజాత శోభ అనురాధ లు డిమాండ్ చేశారు.

# వైద్య ఆరోగ్యశాఖ సమస్యలు పరిష్కరించాలి



- **తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్ యుద్దీన్.**

**నేటి సాక్షి వికారాబాద్:** వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పసియోద్దీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ జిల్లా 2వ మహాసభలో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడుతూమెడికల్ అండ్ హెల్త్ లో ఏ ఎన్ ఏం లు 104, 108 ఇతర కాంట్రాక్టర్ ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మిట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ వైద్యరంగంలో 1930 ఏఎన్ఎం పోస్టులు 2300 నర్సింగ్ ఆఫీసర్స్ 1284 ఎల్ టి పోస్టులు 735 ఫార్మాసిస్టు పోస్టులు ఖాళీగా ఉన్న ప్రభుత్వ మాత్రం వాటిని భర్తీ చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టు కార్మికులు తీవ్రంగా నష్టపోయారు పాలకులు మారితే జీవితాలు బాగుపడతాయని ఆశపడ్డ కార్మికులకు నిరాశే మిగిలిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నూతన ప్రజా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి కార్మికులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన పోరాటాలు తీవ్రతరం చేస్తామని అన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవాడాము జరిగింది. అధ్యక్షురాలిగా వెంకటమ్మ, కార్యదర్శిగా లీలావతి, కోశాధికారిగా రజియా, ఉపాధ్యక్షురాలుగా ప్రవంతి, మంగమ్మ, 104 శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలుగా భారతి సుహాసిని, 104 మహేందర్ కమిటీ సభ్యులుగా వైదేవి, సమాధాన, నిర్మల,, అనిత, సత్యమ్మ, అపర్ణ, స్వరూప అనంతలక్ష్మి, సులోచన, జ్యోతి, కవిత, రోజా లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ శ్రీనివాసు ఉపాధ్యక్షులు చంద్రయ్య మహిపాల్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్.ఓ శిక్షణను విజయవంతంగా పూర్తి

- **మహబూబాబాద్ జిల్లా పోలీస్ పి.ఆర్.ఓ కుశల్ హైదరాబాద్‌లో నిర్వహించిన పి.ఆర్.ఓ శిక్షణను విజయవంతంగా పూర్తి**
- **జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ చేతులమీదుగా సర్టిఫికేట్ అందజేత**

**నేటి సాక్షి మహబూబాబా ద్ (భూక్యా రవి నాయక్) నవంబర్ 13 :** మహబూబాబాద్ జిల్లా పోలీస్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పి ఆర్ ఓ) కుశల్ కుమార్ కుందోజు హైదరాబాద్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్, పెట్రోలియం టవర్స్, గచ్చిబౌలిలో ఇటీవల మూడు రోజులపాటు నిర్వహించిన పి.ఆర్.ఓ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మహబూబాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శిక్షణ పూర్తి వివరాలను తెలియజేశారు. ఎస్పీ గారు ఆయనను అభినందించి, సర్టిఫికేట్‌ను స్వయంగా అందజేశారు.

### శిక్షణ కార్యక్రమం ఉద్దేశ్యం

ఈ శిక్షణా శిబిరం ద్వారా పి.ఆర్.ఓలు ప్రజలతో సమర్థవంతమైన కమ్యూనికేషన్ నిర్వహించడం, మీడియా వ్యవహారాలపై సమన్వయం చేయడం, పోలీస్ శాఖలోని వివిధ విభాగాల కార్యకలాపాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయడం వంటి అంశాలపై లోతైన అవగాహన పొందారు. ఈ శిబిరంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లు పాల్గొనగా, ప్రజా సంబంధాల ప్రాముఖ్యత, ఆధునిక మీడియా సాంకేతికతలు, సామాజిక మాధ్యమాల సమర్థ వినియోగం, పాజిటివ్ కమ్యూనికేషన్ టెక్నిక్స్ వంటి అంశాలపై నిపుణులు మార్గదర్శనం చేశారు.

### ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గారి సూచన

ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ, "పి.ఆర్.ఓలు ప్రజలతో పోలీసుల మధ్య వారధిగా పనిచేస్తారు. వారు పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంపొందించే ప్రధాన పాత్రధారులు. ప్రతీ సంఘటనను సమర్థంగా ప్రజలకు తెలియజేయడం ద్వారా పోలీస్ శాఖపై నమ్మకాన్ని బలపరచాలి," అని సూచించారు. అలాగే ఆయన ప్రజా సంబంధాల రంగంలో నిరంతరం అభివృద్ధి చెందుతూ, ఆధునిక సాంకేతికతలను నేర్చుకోవడంలో ప్రతి పి.ఆర్.ఓ చురుకుగా ఉండాలని సూచించారు.

### పి.ఆర్.ఓ కుశల్ స్పందన



శిక్షణ అనంతరం పి.ఆర్.ఓ కుశల్ కుమార్ మాట్లాడుతూ, "ఈ శిక్షణ ద్వారా ప్రజా సంబంధాల ప్రాముఖ్యతను మరింత లోతుగా అర్థం చేసుకున్నాను. ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంచే కొత్త పద్ధతులు, సోషల్ మీడియా కమ్యూనికేషన్ విధానాలను నేర్చుకున్నాను. ఇవన్నీ మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ప్రజాసేవకు ఉపయోగపడేలా వినియోగిస్తాను," అని తెలిపారు. ఎస్పీ సార్ గారి నిరంతర ప్రోత్సాహం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# డిసెంబర్ 2 న శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయస్వామి జాతర

**జాతర పనులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి**



**నేటి సాక్షి,నారాయణపేట నవంబర్ 13 :** జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తాగునీటి ఏర్పాటు,కోనేరు వద్ద స్నానం ఆచరించే వారికి స్రీ,పురుషులకు వేరేవేరుగా గదులు,శానిటేషన్,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చూసుకోవాలి జాతర కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాని, అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జాతరకు వచ్చే భక్తులు అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశం జారీ చేశారు.

# 15న కామారెడ్డిలో జరిగే బిసి సభను విజయవంతం చేయండి




**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 13 :** నారాయణపేట జిల్లాలో ని మరికల్ మండలం లోని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో వివిధ బిసి నాయకులను కలిసి ఈనెల 15వ తారీఖున జరగబోయే కామారెడ్డి బీసీ ఆక్రోశ సభకు అశోక్ గౌడ్,సీతారాం ముదిరాజ్, బాలరాజ్ ముదిరాజ్,అంజి ముదిరాజ్,గోవర్ధన్ గౌడ్, గోవర్ధన్ యాదవ్ గార్లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వీరేష్ బలిజ,జేఏసీ నాయకులు ఈశ్వర్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ గువ్వల శివరాజ్, జిల్లా నాయకులు మల్లికార్జున్, ధన్వాడ మండలం నాయకులు నరేష్ పాల్గొన్నారు.

# శ్రీశక్తి పీఠంలో ముగిసిన శ్రీ కాళభైరవ నవరాత్రుల ఉత్సవాలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాల ల్లో ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం మకుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతీ మహా స్వామినీ వారి ఆధ్వర్యంలో భైరవ ప్రీతికరమైన 108 విశిష్ట సుగంధ వనమూలికా ద్రవ్యములతో మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఆనంతరం శ్రీ కాలభైరవ దీక్ష పొందిన సుమారు 350 మంది భక్తులకు దీక్షవిరమణ చేశారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. భక్తులు అందరికీ శ్రీ కాల భైరవ స్వామి వారికి అలంకరణ చేసిన ముత్యాలను పూజ్య మాతాజీ వారి శక్తి హస్తాలతో వితరణ చేయడం జరిగినది అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

**సిహెచ్ యాదయ్య.!**



**నేటి సాక్షి, ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో ఉన్న అమీర్‌పెట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య లతో పాటుగా మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పూజారి ప్రేమ్ శర్మ పంతులు,తదిరులు పాల్గొన్నారు...

# బోరింగులు రిపేరి చేయించిన గ్రామ సర్పంచ్- వి.వరప్రసాద్.



**నేటి సాక్షి పాములపాడు నవంబర్ 13 :** పాములపాడు మండలంలోని, తుమ్మలూరు, కృష్ణారావుపేట గ్రామాలలో గ్రామ సర్పంచ్-వి.వరప్రసాద్ పనిచేయని బోరింగ్ లను రిపేరు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.వరప్రసాద్ మాట్లాడుతూ వచ్చే శీతాకాలం, వేసవికాలన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఎక్కడెక్కడ పనిచేయని బోరింగులు, కుళాయిలు, పైప్ లైన్లు, ఉన్నాయో వాటన్నిటిని ఎప్పటికప్పుడు రిపేరు చేయించి, నీళ్లు పుష్కలంగా వచ్చే విధంగా చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా గ్రామ పంచాయితీ నీ అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందన్నారు.

# నిరంతర విద్యుత్ కోసం కృషి

**టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలకమర్రి చక్రపాణి.**




**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలకమర్రి చక్రపాణి గురువారం తుక్కుగూడలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిరంతరమైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం సంస్థ కృషి చేస్తోందని తెలిపారు.వచ్చే వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు,అధిక సామర్థ్యంతో కూడిన ట్రాన్స్‌ఫార్మర్లు,కొత్త లైన్లు,సబ్‌స్టేషన్లు నిర్మాణం చేపట్టుతున్నామని చెప్పారు.విద్యుత్ సిబ్బంది భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్య,రాజేంద్రనగర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్, కందుకూరు డీఈ గోపాలకృష్ణ,మామిడి పల్లి ఏడీఈ శంకర్,మహేశ్వరం ఏఈ చక్రపాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్ళాలి



- **ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ ఉద్యమ సెగ తగలాలి: బీసీ జేఏసీ చైర్మన్ రమేష్ రూపునర్**

**నేటి సాక్షి, కొమురం భీం ఆసిఫాబాద్ :** బీసీలకు రాజ్యాంగబద్ధంగా ఉద్యోగ, విద్య రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష శ్రీ రమేష్ రూపునర్ చైర్మన్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బీసీ జేఏసీ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గౌ. శ్రీ అజ్మీరా శ్యామ్ నాయక్ గారు మరియు %ఎతీజూం% జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ. రేగుంట కేశవ్ గారు మద్దతు తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా ఈరోజు రాష్ట్ర రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు బీసీల ధర్మపోరాట దీక్ష చేయడం జరుగుతున్నది.బీసీ రిజర్వేషన్ సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అఖిల పక్షాన్నిబీసీలకు 42% రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా ఈరోజు రాష్ట్ర రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు బీసీల ధర్మపోరాట దీక్ష చేయడం జరుగుతున్నది.బీసీ రిజర్వేషన్ సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అఖిల పక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్లి కేంద్రం పై వత్తిడిపెంచాలి వచ్చే పార్లమెంట్ సమావేశాలలో బీజీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలతో సమన్వయం చేసుకొని పార్లమెంటు స్తంభింపజేసి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేదాకా పార్లమెంట్ సమావేశాలు వేదికగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం బీసీలు తరపున రాజకీయ పోరాటం కొనసాగించాలి. బీసీల మాట పెడచెవిన పెట్టి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామంటే బీసీలు తాడోపేడో తెలుసుకోవాల్సి వస్తుంది. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేసి, ఈడబ్ల్యూఎస్ జనాభా కంటే ఎక్కువగా 10 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పెట్టి కేంద్రానికి పంపితే రాష్ట్రపతి గవర్నర్ గారు పెండింగ్ పెట్టారు. రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టును సుప్రీంకోర్టును ఆశ్రయించి తినే అన్నంలో మన్ను కలిపినట్టు చేసినారు. రాజ్యాంగ సవరణ చేసి బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో ఈ నెల 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్, ఈనెల 18న ఎంపీలతో ములాఖత్, 23న డిసెంబర్ మొదటి వారంలో పార్లమెంటు ముట్టడి, డిసెంబర్ మూడో వారంలో బస్సు యాత్ర జనవరి 4న వేలవృత్తులు - కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించుటకు రాష్ట్ర జేఏసీ ద్వారా పిలుపునివ్వడం జరిగింది. ఢిల్లీ కి తీసుకెళ్లి కేంద్రం పై వత్తిడిపెంచాలి వచ్చే పార్లమెంట్ సమావేశాలలో బీజీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ ఇండియా కూటమి నేతలతో సమన్వయం చేసుకొని పార్లమెంటు స్తంభింపజేసి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేదాకా పార్లమెంట్ సమావేశాలు వేదికగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం బీసీలు తరపున రాజకీయ పోరాటం కొనసాగించాలని బీసీ జేఏసీ చైర్మన్ రమేష్ గారు డిమాండ్ చేశారు.బీసీల మాట పెడచెవిన పెట్టి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామంటే బీసీలు తాడోపేడో తెలుసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేసి, ఈడబ్ల్యూఎస్ జనాభా కంటే ఎక్కువగా 10 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పెట్టి కేంద్రానికి పంపితే రాష్ట్రపతి గవర్నర్ గారు పెండింగ్ పెట్టారు. రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టును సుప్రీంకోర్టును ఆశ్రయించి తినే అన్నంలో మన్ను కలిపినట్టు చేసినారని మండి పడ్డారు. రాజ్యాంగ సవరణ చేసి బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో ఈ నెల 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్, ఈనెల 18న ఎంపీలతో ములాఖత్, 23న డిసెంబర్ మొదటి వారంలో పార్లమెంటు ముట్టడి, డిసెంబర్ మూడో వారంలో బస్సు యాత్ర జనవరి 4న వేలవృత్తులు - కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించుటకు రాష్ట్ర జేఏసీ ద్వారా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ ప్రణయ్ కుమార్, బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు గాజుల జక్కన్న, పొన్న రమేష్, మేరాజ్ భాయ్, వైరాగడి మారుతి పటేల్, నికోడె రవీందర్ అడ్వకేట్ గారు, జై భీమ్ సంఘ నాయకుడు ఝూడే అశోక్, గంగపుత్ర సంఘ నాయకుడు మోరేశ్వర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘ నాయకుడు జూలూరి శంకర్,అఖిలభారత మాలిమహా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగోశే శంకర్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గురునులే మెంగజీ గారు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహు కుమార్, ఆరే సంక్షేమ సంఘం నాయకుడు బొట్టుపల్లి శ్యామ్ రావు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, సండే నామ్ దేవ్, నికోరే హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు యజమాన్యంపై చర్యలు తీసుకోండి




**గౌడ సంక్షేమ సంఘం సభ్యుల డిమాండ్.**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన వైన్ షాప్ ని బెల్టు షాప్ యజమానులు కొడుతున్నారని గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో గౌడ సంఘ సభ్యులు వాపోయారు. ఈ ప్రభుత్వంలో మద్యం షాపు టెండర్ ద్వారా 28 మంది దరఖాస్తు చేసుకోగా అత్తరాల నారాయణ అనే వ్యక్తి పేరు మీద పుత్తూరు నందు షాపు మంజూరైనది. గౌడ సంఘం సభ్యులు అందరూ కలిసికట్టుగా నిర్వహించుకుంటున్నాము. అధికారుల సూచన మేరకు షాపును మార్చాలని కోరగా మొదట తొర్రూరు బైపాస్ రోడ్డు నందు, అక్కడి నుండి విష్ణు మహల్, ఇస్లాపురం తరువాత కళ్యాణపురం దగ్గరికి మార్చాము. బెల్ట్ షాపు నిర్వాహకులు పగలు రేయి మద్యం అమ్మడంతో మా షాపు తెరిస్తే వాళ్లకు వ్యాపారాలు దెబ్బతింటాయని బయట ఊరి నుంచి జనాలను తెచ్చి ధర్నాలు చేపించడం జరుగుతున్నది. మా షాపు వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదు మా పైకి బయట ఊర్ల నుంచి మనుషులను తెప్పించి దాడులకు పంపుతున్నారు. ఈ షాపు ద్వారా 28 కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నాయి, మేము షాపు తెరకపోతే చావేగతి, వేరే దారి లేదని వాపోయారు.షాపు తెరవకపోతే ప్రభుత్వానికి లైసెన్స్ కు మేము డబ్బులు ఎలా కట్టాలి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న మాకు న్యాయం జరగలేదని పత్రిక ముఖం ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తారని మీ ముందుకు వచ్చామని పత్రికల వారిని కోరుకుంటున్నామని, మా బాధను అర్థం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మా షాపును తెలుసుకునే దానికి అనుమతులు ఇచ్చి, మాకు రక్షణ కల్పించాలని, బెల్టు షాపుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ్, అత్తిరాల శ్రీరాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, రాంబాబు గౌడ్, పురుషోత్తం గౌడ్, రామయ్య గౌడ్, ఉదయగిరి మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్కాస్ వర్కర్స్ కి కోవిడ్ పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- **మోడల్ స్కూల్ హాస్టల్ అప్కాస్ వర్కర్స్ కి కోవిడ్ పెండింగ్ వేతనాలు చెల్లించాలి**
- **ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు**



**నేటి సాక్షి:నంద్యాల జిల్లా నవంబర్ 13 :** రాష్ట్రంలో 134 మోడల్ స్కూల్ హాస్టల్ లో కోవిడ్ -19 సందర్భంగా మార్చి 2020 నుండి 8 నెలల పాటు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అనేక ఇబ్బందులతో ప్రాణాలు సైతం పనంగా పెట్టి హాస్టల్ లో బస చేసి బాధితులకు సేవా పని చేశారని అలాంటి మహిళా ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదని తక్షణమే ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు చెల్లించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు డిమాండ్ చేశారు.. గురువారం పటమట లోని సర్వ శిక్ష అభియాన్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్ ఎస్ ఏ రాష్ట్ర అడిషనల్ స్పెషల్ ప్రాజెక్టు డైరెక్టర్ దేవానందరెడ్డి గారికి వినతి పత్రం అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కరోనాను లెక్క చేయకుండా ప్రాణాలకు తెగించి మహిళా ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా 134 ఆదర్శ పాఠశాల వసతి గృహాల్లో అనేక సేవలు చేశారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నడిచారని అలాంటి వారికి వేతనాలు ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. గతంలో విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ గారికి ఈ విషయంపై వినతిపత్రం అందించి సమస్య తెలపడం జరిగిందని రాష్ట్రస్థాయి అధికారులు ఈ విషయంపై ఆలోచించాలని వారు కోరారు.. చాలీచాలని వేతనాలతో పని గంటల విధానం లేక కుటుంబాలను వదిలి అనేక అవస్థలు పడి వీరు పనిచేస్తున్నారని రాత్రి వేళల్లో హాస్టల్లోనే బస చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అలాంటి వారికి పెండింగ్లో వేతనాలు ఉంచడం తగదన్నారు..కుటుంబ పోషణ భారంగా మారిందాన్నారు. వేతనాలు పెంపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అప్కాస్ నుండి కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం విధుల్లో పని చేసిన వివరాలు సేకరించి వీరికి వేతనాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కు సిద్ధపడుతుందని వారి హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు మహేష్ సోము తదితరులు పాల్గొన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
14 నవంబర్ 2025


# హత్యకు గురైన శ్రావణి కుటుంబానికి ఆర్థిక సహాయం

- దహేగం మండలంలో హత్యకు గురైన శ్రావణి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కలెక్టర్, ఎస్పీ
- మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం .కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 13 :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలం గెర్రె గ్రామానికి చెందిన తలండి శ్రావణి D/o చిన్నయ్య ఇటీవల హత్యకు గురైన ఘటనపై జిల్లా పరిపాలన స్పందించింది. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేష్ దోత్రే మరియు జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ .బాధిత కుటుంబ సభ్యులకు రూ. 4,12,500/- ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. అదేవిధంగా, ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద రూ. 5 లక్షల విలువైన ఇల్లు నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను అందించారు. అదనంగా, పొదుపు మహిళా సంఘం ద్వారా బాధిత కుటుంబానికి రూ. 1,00,000/- ఆర్థిక సాయం చెక్కు రూపం లో అందజేశారు. మృతురాలి చిన్న తమ్ముడు తలండి ప్రసిక్ ను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో (నాల్గవ తరగతి) చేర్పించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 100 ద్వారా లేదా నేరుగా పోలీసులను వెంటనే సంప్రదించాలని ఎస్పీ .ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీలతో పాటు కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, లోకేశ్వరరావు డిఆర్ఓ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, దహెగాం ఎస్.ఐ విక్రమ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కష్టపడిన వారికి తెదేపాలో సముచిత స్థానం





- తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం
- స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా కృషి చేయాలి
- వైసిపి దుష్ప్రచారం తిప్పికొట్టాలని పిలుపు
- కోట్లాది రూపాయలతో అభివృద్ధి
- మండల, క్లస్టర్,యూనిట్, గ్రామ,బూత్ కమిటీల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే ఏలూరి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ పార్టీలో సముచితమైన స్థానం, గౌరవం లభిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో నూతన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే ఏలూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి-ంలో రూపొందించిన వ్యవస్థ కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా చేరాయన్నారు. పార్టీ కోసం నిరంతరం ప్రతి కార్యకర్త కృషి చేశారన్నారు. ఈ రోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న వారికి. ఇది కేవలం పదవి కాదు వారికి ఇచ్చిన గౌరవం అన్నారు.

### వైసిపి దుష్ప్రచారానికి తిప్పికొట్టాలి

"వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్నీ ప్రతి కార్యకర్త తిప్పి కొట్టాలన్నారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి. ప్రజలకు నిజమైన అభివృద్ధి, ప్రగతిని అందించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నదని గుర్తు చేయండి" అని సూచించారు.

### కార్యకర్తలకు స్పష్టమైన సందేశం

ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగింపు సందర్భంగా, నూతనంగా ఎన్నికైన మండల, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నిబద్ధతతో పనిచేస్తామని ప్రమాణం చేశారు. కార్యకర్తల సహకారం, సమన్వయం ద్వారా తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే ఏలూరి విశ్వాసం వ్యక్తం చేశారు.

### కోట్లాది రూపాయల అభివృద్ధి

నియోజకవర్గంలో రూ. 80 కోట్లతో సిసి రోడ్లు రూ. 8 కోట్లతో గోకులాలు, రూ 60 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు, 16 కోట్లతో పిఐయూ రోడ్లు, 1170 మందికి 10 కోట్ల తో సీఎం సహాయనిది, రూ. 3 కోట్లతో కే డబ్ల్యూ డి అభివృద్ధి, కోటిన్నరతో ఎన్ ఎస్పీ కాలువలు,రూ. 3.50 కోట్లతో డ్రైనేజీలు అభివృద్ధి ఇలా కోట్లాది రూపాయలతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు.

### ఘనంగా వేడుక....

బూతు క్లస్టర్ యూనిట్ గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ వేడుక కన్నుల పండుగ జరిగింది. వేలాది మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణం తలపించింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. అలాగే రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు తిరుమల శెట్టి శ్రీహరి, షేక్ శంషుద్దీన్, కోడూరి శేష బ్రహ్మచారి, కారుమంచి కృష్ణ , హుస్సేన్ లను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నాయుడు హనుమంతరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, షేక్ సంసుద్దీన్ , తిరుమల శెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత




**నేటి సాక్షి, కరీంనగర్ రూరల్ :** తేదీ: 13.11.2025 రోజున పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తీగలు గుట్టపల్లిలోని రైల్వే గేటు వద్ద మరియు బొమ్మకల్లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు, వివరాల్లోకి వెళితే గొల్లపల్లి గ్రామం సుల్తానాబాద్ మండలానికి చెందిన బొంకురి నరేష్ మరియు పున్న గంగరాజు అనువారు తమ ట్రాక్టర్ మరియు ట్రైలర్ల నందు ఇసుకను అక్రమంగా కరీంనగర్ వైపు తరలిస్తున్న క్రమంలో పోలీసులు తీగలగుట్టపల్లి లోని రైల్వే గేటు వద్ద పట్టుకున్నారు మరియు బొమ్మకల్ గ్రామానికి చెందిన ఏడేల్లి రాజు అనునతడు తన ట్రాక్టర్ మరియు ట్రైలర్ నందు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బొమ్మకల్ లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు, పై ముగ్గురి మీద కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది మరియు మరొక సారి అక్రమ రవాణా చేయకుండా కరీంనగర్ రూరల్ ఏంఆరో గారి ముందు హాజరు పరచి మూడు లక్షల పూచికత్తుతో బైండోవర్ చేయడమైనది అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి గారు తెలిపారు. ఏ. నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ రూరల్ పీస్

# సన్నిధాన పనులు పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



- అయ్యప్ప స్వాముల సన్నిధాన పనులు పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కొత్వాల్ చెరువు తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్వాల్ చెరువు కట్టపై గతంలో ఇంద్రారెడ్డి ట్రస్ట్ ద్వారా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నిర్మించిన పరమేశ్వరుని 40 అడుగుల భారీ విగ్రహం పక్కన అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం నూతనంగా నిర్మిస్తున్న సన్నిధాన నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వీలైనంత త్వరగా సన్నిధాన పనులు పూర్తి చేసి స్వాములకు అందివ్వాలని మాలదారణ సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోడీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం సుధాకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ , వద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చాకలి సత్యమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న...

కాంగ్రెస్ నాయకులు.



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్లపడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి రాములు తల్లి చాకలి సత్యమ్మ (వయసు 72) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం కన్నుమూశారు. సత్యమ్మ మరణవార్త తెలిసి కోళ్లపడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యమ్మ పార్థివ దేహానికి నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 10,000 అందజేశారు. భవిష్యత్‌లో కూడా సత్యమ్మ కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ, గ్రామ ఉపాధ్యక్షులు జలా కృష్ణ,సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ,చేపంగి జంగయ్య,యూత్ అధ్యక్షులు కట్టెల రాజశేఖర్,మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,మండల సేవదళ్ అధ్యక్షులు చేపంగి మల్లేష్,కాంటెస్టెడ్ ఎంపీటీసీ చేపంగి ప్రవీణ్,మాజీ వార్డు సభ్యులు చేపంగి జంగయ్య,ఎన్.శ్రీనివాస్,యూత్ కార్యదర్శి కడిగాళ్ల శేఖర్,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చౌడేపల్లి లో గ్రంథాలయ వారోత్సవాలు




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 13 :** ఈనెల 14 నుంచి స్థానిక చౌడేపల్లి లోని గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు లైబ్రేరియన్ సోమశేఖర్ తెలిపారు ఈనెల 14న గ్రంథాలయ ప్రారంభోత్సవ వేడుకలు బాలల దినోత్సవం 15న పుస్తక ప్రదర్శన మాదక ద్రవ్యాల వాడకం పై అవగాహన పుస్తక పఠనం 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న వారిని స్మరించుట 17న కవి సమ్మేళనము రచయి-ంతల స్మరణ 18న పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు వ్యాసరచన పోటీలు క్రీడా పోటీలు వంటివి నిర్వహించుట 19న మహిళలకు వివిధ రంగాలలో పోటీలు 20న డిజిటల్ గ్రంథాలయ వినియోగంపై విద్యార్థులకు అవగాహన వాటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు

# జూబ్లీహిల్స్ గడ్డ -నవీన్ అన్న అడ్డా సిహెచ్ యాదయ్య

జూబ్లీహిల్స్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండా నవీన్ యాదవ్ విజయమే లక్ష్యం- సిహెచ్ యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరనుంది అని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. ఈరోజు కాబోయే ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి,శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, యాదయ్య మాట్లాడుతూ:- జూబ్లీహిల్స్‌లో 282 బూత్ పరిధిలో పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించామని, యువ నాయకుడు నవీన్ యాదవ్ విజయం నిర్ధారితమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎర్ర నవీన్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,ఇతర కార్యకర్తలు,కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శుక్రవారం
14 నవంబర్ 2025




# సంగెం గ్రామంలో వెలుగులు నింపిన సంజయ్ అన్న

- మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు
- కరెంట్ సమస్యకు చెక్

**నేటి సాక్షి కోరుట్ల (రాధారపు నర్సయ్య)**
కోరుట్ల మండలం సంగెం గ్రామంలో నెలల తరబడి బాధపెట్టిన కరెంట్ సమస్యకు ఇక చెక్ పడింది.! గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు పెద్ద ఊరట లభించింది.



### మూడు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

స్థానిక ఎమ్మెల్యే సంజయ్ అన్న ప్రత్యేక శ్రద్ధతో విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో 25 కేవీ సామర్థ్యం గల మూడు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు గ్రామంలో ఏర్పాటు చేయించారు. దీని వల్ల గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇల్లు వెలుగులతో మెరవనుంది.

### బిఆర్ఎస్ నాయకుల కృతజ్ఞతలు

ఈ సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు సుదవేణి భూమయ్య మాట్లాడుతూ..మా సంగెం గ్రామం కరెంట్ సమస్యతో చాలా కాలంగా ఇబ్బంది పడుతూ వచ్చింది. కానీ ఎమ్మెల్యే సంజయ్ అన్న స్పందించి వెంటనే మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించడంతో ఇక మాకు కరెంట్ ఇబ్బంది ఉండదు. మా గ్రామ ప్రజల తరఫున ఆయనకు, విద్యుత్ శాఖ ఏఈ కి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

### ప్రజల్లో సంతోషం.!

కొత్త ట్రాన్స్‌ఫార్మర్లతో గ్రామంలోని విద్యార్థులు, వ్యాపారులు, రైతులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సౌకర్యవంతంగా పని చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మా సంగెం గ్రామం వెలుగులతో నిండిపోయింది..సంజయ్ అన్నకు ధన్యవాదాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం

- దూలపల్లి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన కందాడి జ్యోత్స్న శివారెడ్డి
- విద్యా ప్రమాణాలు, పారిశుధ్యం, మౌలిక వసతులపై సమీక్ష
- విద్యార్థులు, సిబ్బందితో నేరుగా సంభాషణ




**నేటి సాక్షి దూలపల్లి,నవంబర్ 13 :**తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి గురువారం దూలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభివృద్ధి, మరియు పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జ్యోత్స్న శివారెడ్డి పాఠశాలల్లోని తరగతి గదులు, వంటగది సౌకర్యాలు, పారిశుధ్య వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, మధ్యాహ్న భోజన పౌష్టిక ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేసి, సిబ్బందితో భోజన వంట విధానాలపై చర్చించారు.తరగతి గదుల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాస స్థాయి, బోధన పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలు విని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తగిన సూచనలు ఇచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమావేశమై, విద్యార్థుల హాజరు, పాఠ్యపుస్తకాల వినియోగం, పాఠశాల నిర్వహణపై సమీక్ష జరిపారు. పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, డిజిటల్ విద్యా వసతులపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ పర్యటనలో విద్యా శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం- పేదల నేస్తం!



- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పాలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల
- రాబోయే రోజుల్లో రొయ్య పిల్లల పంపిణీకి మంత్రి భరోసా

**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 13 :** కూసుమంచి : పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామ రిజర్వాయ-ర్‌లో చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలుగా పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల జీవనోపాధి కష్టాలపై దృష్టిపెట్టి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మత్స్యకార సోదరుల అభ్యర్థన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్దసైజు రొయ్య పిల్లలను రాబోయే 15 రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టుగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లల విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఆర్భాటాలకు కాకుండా, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే విని యోగించే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 90 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 97 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడీఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం..భవిత అంధకారం

### మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమం

నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్): అభం శుభం తెలియని వయస్సులో పెళ్ళి పేరిట మూడుముళ్ళతో బాల్య దశను భర్త పిల్లలు అంటూ బాలికలపై కుటుంబ భారాన్ని మోపుతున్న దయనీయ దుస్థితిపై మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని చర్లపల్లి గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగన్, చైల్డ్ లైన్ 1098 అధికారి కేసు వర్కర్ రజిత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అవరణలో ప్రజలకు, గ్రామ పెద్దలకు, పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాల ద్వారా జరిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు గూర్చి వివరిస్తూ... బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012, మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు వినియోగం వంటి పలు చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సం.లోపు అమ్మాయికి 21 సం.లోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఇందుకు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారన్నారు. అదేవిధంగా బాల్యవివాహాల ద్వారా పుట్టబోయో పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని, ప్రభుత్వం నుండి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని అన్నారు. వీటి నిర్మూలనకు గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి వారి సమస్యలను గురించి చర్చించి పరిష్కారంకై చొరవ చూపాలని కోరారు. బాలబాలికలు మత్తు పదార్థాలు సేవించడం, అధిక మొబైల్ ఫోన్స్ వినియోగం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. 18 సంవత్సరాల లోపు బాలబాలికల రక్షణ, సంరక్షణకు అవసరమైన 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098, పోలీస్ 100 డయల్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బాల్య వివాహాలు లేని భారతదేశ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సీడీపీఓ వాణిశ్రీ, సహాయ ఎన్జీవో లహరి, పంచాయితీ కార్యదర్శి తిరుపతి రెడ్డి, అంగన్వాడి టీచర్ కదారి పద్మ, ఏఎన్ఎం సునీత, వివో సంఘ సభ్యులు జెల్ల మల్లీశ్వరి, సునీత, ఆశావర్కర్లు లత, రజిత, మహిళలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ దోపిడీని పాట రూపంలో తెలిపిన మహర్షి..."కాళోజి"



**నేటిసాక్షి, మిర్యాలగూడ :**తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం, తెలుగు భాషా బలోపేతం కోసం కాళోజి నారాయణరావు చేసిన కృషి నేటి యూవతకు స్ఫూర్తిదాయకమని సామాజిక వేత్త డాక్టర్ రాజు, ఉద్యమ కర్త కస్తూరి ప్రభాకర్ అన్నారు. గురువారం కాళోజి నారాయణ రావ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి గ్రంధాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలదండ, వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్రుల పాలనలో తెలంగాణకు జరుగుతున్న నష్టాలను పాటల రూపంలో రాసి ప్రజలను చైతన్యపరిచారని, తెలుగు భాషా పరిరక్షణ కోసం అనేక గ్రంధాలను రాసి అవహగాహన కల్పించారు. అయన ఆశయం సాధన కోసం యువత కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చెగొండి మురళి యాదవ్, కుమ్మరికుంట్ల సుధాకర్, లవన్, క్రాంతి, వెంకటేష్, నాగార్జున, అఖిల్, రాంబాబు, సూర్య, నాగరాజు, పవన్, మధు, విజయలక్ష్మి, మమత, గాయత్రి, చందన, సునీత తదితరులు పాల్గొన్నారు.

# 108 కలశాలతో వైష్ణవి దేవికి అభిషేకాలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 13 :** నేడు చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి 108 కలశాలతో అభిషేకము అనంతరం సౌందర్యలహరి పారాయణం జరుగును. ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాలే కాకుండా జిల్లాల నుండి కూడా భక్తులు తరల వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతున్నది. ఈ దేవస్థానం నందు సంతానం లేని వారికి సంతానం అదేవిధంగా ఆర్థికంగా, వ్యాపార పరంగా, ఉద్యోగరీత్యా, భూ తగాదాలు , ఆరోగ్యపరంగా మొదలగు ఎన్నో పరిహారాలు వైష్ణవ దేవి మహిమతో భక్తాదులు ఎన్నో ముడుపులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీ సరస్వతి హైదరాబాద్ నుండి విచ్చేయుచున్నారు. కావున భక్తాదులు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాను.

# గుండ్లపల్లి రాజీవ్ రహదారిపై ధర్నా



**నేటి సాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** డబుల్ రోడ్డు కోసం ఈనెల 16న గుండ్లపల్లి రాజీవ్ రహదారిపై యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే మహాధర్న విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం గన్నేరువరం మండల కేంద్రంలో నిరసన చేపట్టి డబుల్ రోడ్డు కోసం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. రోడ్డు వేస్తారా ప్రాణాలు తీస్తారా అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు 71 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరై మూడేళ్లు గడుస్తున్నా రోడ్డు పనులు పూర్తి కాలేదని కాంట్రాక్టర్ కంకర పోసి వదిలేయడంతో ప్రయాణికులు ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న అధికారులు నాయకులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ రోడ్డు వేసేంతవరకు తమ పోరాటం ఆగదని యువజన సంఘాల నాయకులు హెచ్చరించారు.

# విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం ప్రారంభం

- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు యాక్షన్ యూనిట్ కార్యాలయం ఏర్పాటు చేశామని వాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి .వినోద్ కుమార్ అన్నారు.బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని బాపట్ల జిల్లా కలెక్టర్ డా.వాసుదేవ వినోద్ కుమార్ గారితో కలిసి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మరియు,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ప్రారంభించారు. ముందుగా బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారు, శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం మోడల్ కార్యాలయంగా ఉందని ఆయన అన్నారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బాపట్ల నియోజక వర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించు కోవడానికి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. బాపట్ల నియోజకవర్గం యూనిట్ కార్యాలయంలో ప్రతి మంగళ, బుధ, శుక్రవారం ఈ మూడు రోజుల్లో తాను ప్రజలకు అందుబాటులో ఉ ంటానని ఆయన తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలు సమస్యలపై ఎప్పుడైనా తనను కలుసుకోవచ్చునని ఆయన తెలియజేశారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం, ఆక్వారంగం, విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మానసికంగా బలంగా ఉండేందుకు క్రీడా పోటీలు



- పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్
- రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించే వారికి రూ.1లక్ష డొనేషన్ ఇస్తా : హామీ ఇచ్చిన బిఎల్ఆర్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మండల పరిధిలోని శ్రీనివాస్ నగర్ నందు గల మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాల & కళాశాల దామరచర్ల నందు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, పాఠశాల వసతుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోటిల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో శారీరకంగానే కాకుండా మానసికంగా బలంగా ఉండేందుకు ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహిస్తునందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తెలంగాణలో విద్య కు ప్రాధాన్యతనిస్తూ, విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేస్తుందని అన్నారు. కావున విద్యార్థులు అందరూ ధృడమైన సంకల్పంతో మంచిగా చదువుకొని, మీ కుటుంబాలకు, మన మిర్యాలగూడ కి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. అలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గంలో గురుకుల విద్యార్థులు ఎవరైతే రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధిస్తారో వారికి రూ. 1లక్ష డొనేషన్ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ గురుకుల ఆర్సీఓ, మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు మరియు బ్రదర్స్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం

- మంగాపురం తండా అభివృద్ధికి 7.65 కోట్లు
- బుద్దారం గ్రామాభివృద్ధికి 12.24 కోట్లు
- సీసీ రోడ్ల శంకుస్థాపన, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- మంత్రి పొంగులేటి



**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 13:** రాష్ట్రంలో ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంగాపురం తండా, బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంగాపురం తండాలో ₹30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి, గత 20 నెలల్లో ₹57 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. మంగాపురం–నాచేపల్లి మధ్య ₹4.50 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, రావిగూడెం%–%మంగాపురం తండా మధ్య ₹2.22 కోట్లతో బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయని వివరించారు. అదనంగా ₹7 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం మంగాపురం తండా అభివృద్ధికి ₹7.65 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. బుద్దారం గ్రామంలో ₹26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి – గంద్రాయి బీటీ రోడ్డు పై ₹7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని చెప్పారు. గత 22 నెలల్లో బుద్దారం గ్రామాభివృద్ధికి మొత్తం ₹12.24 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తయిందని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాల్‌కు ₹500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద ₹9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌లో సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణ పథకాలను విస్మరించిందని విమర్శించిన మంత్రి, ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 58 మంది లబ్ధిదారులకు ₹20.29 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలి

పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి అపర్ణ..



**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 13 :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరపలో వచ్చే వేరు కుళ్ళు నివారణ చర్యలను ఏ విధంగా చేపట్టాలి అనే అంశంపై పాలేరు డివిజన్ ఉ ద్యాన శాఖ అధికారి పి అపర్ణ రైతులకు పలు సూచనలు చేశారు.. ముఖ్యంగా మిరప వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉన్నందున , నివారణ చర్యల్లో భాగంగా ముఖ్యమైనది 1.నీటి యాజమాన్యం అనగా ఎక్కువ నీటి తడులు ఇవ్వకుండా ఉండాలి. 2. వేరు కుళ్ళుతో ఎండిపోయిన లేదా చనిపోయిన మొక్కలను వెంటనే వేళ్ళతో సహా తీసివేయాలి . 3. 200 లీటర్ నీటిలో 5 కేజీ ట్రైకోడర్మా విరిడే , 3 కేజీ సూడోమోనస్ , 10 కేజీ బెల్లం కలిపి 24 గంటల తర్వాత అన్ని మిరప మొక్కల పాదులు తడుపుకోవాలి 4.కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రామ్ , కోసైడ్ కాపర్ 2గ్రామ లీటర్ నీటిలో కలిపి లేదా రోకో 2గ్రామ లీటర్ నీటిలో పిచికారీ చేయాలనీ సూచించారు .

# ప్రజా సేవలో ప్రతినిత్యం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



**నీటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 13 :**ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్నారు.

# కేశంపేట్‌లో వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం పై బీజేపీ నేత ఆగ్రహం

ఉదయం 10 గంటలనుండి ఆఫీస్ ఎదుట వేచిచూసిన నరేందర్ రెడ్డి.



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 :** కేశంపేట్ మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద బీజేపీ నాయకుడు కర్రెడ్ల నరేందర్ రెడ్డి గురువారం ఉదయం పడిగాపులు కాశారు.వర్షాల కారణంగా రైతులు పంట నష్టాలను ఎదుర్కొంటున్న తరుణంలో,నష్టపరిహారం వివరాలు తెలుసుకోవడానికి ఆయన ఉదయం 10 గంటలకే కార్యాలయానికి చేరుకున్నారు.అయితే, 11:30 గంటలయినా కార్యాలయం తెరుచుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యవసాయ అధికారికి ఫోన్ చేసినా సరైన సమాధానం ఇవ్వలేదని ఆయన విమర్శించారు.రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో అధికారుల నిర్లక్ష్యం అర్థం కాని విషయమని నరేందర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తున్నదన్న సమాచారం నేపథ్యంలో,మండల పరిధిలో ఎంతమంది రైతులకు పంట నష్టం జరిగిందో వివరాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## ఏసీబీ వలలో ఆదిబాట్ల టౌన్ ప్లానింగ్ ఆఫీసర్

**రూ.75 వేల లంచం స్వీకరిస్తూ పట్టుబాటు**

**ఇల్లు పర్మిషన్ కోసం లంచం.. ఏసీబీ దాడులతో బయటపడిన అవినీతి.**



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13:** రంగారెడ్డి జిల్లా ఆదిబాట్ల మున్సిపాలిటీలో అవినీతి వ్యతిరేక శాఖ (ఏసీబీ) అధికారులు ఈ రోజు సోదాలు నిర్వహించారు.టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్,అసిస్టెంట్ వంశీ ఇల్లు పర్మిషన్ విషయంలో ఆనంద్ అనే వ్యక్తి నుండి రూ.75,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు మున్సిపల్ ఆఫీస్‌లో సడెన్ రైడింగ్ చేసి సాక్ష్యాధారాలతో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనతో ఆదిబాట్ల మున్సిపాలిటీలో కలకలం రేగింది.మరింత విచారణ జరుగుతోందని ఏసీబీ అధికారులు తెలిపారు

## 42శాతం రిజర్వేషన్లు పెంపుకు జీవో చేశాం

**బిసి రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించట్లేదు**

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ జేఏసీల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆవరణలో ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ దీక్ష కు మద్దతుగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కుల గణన నిర్వహించి, సామాజిక న్యాయం చేయాలని స్థానిక సంస్థల్లో బీసీ లకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని ప్రత్యేక జీవో ఏర్పాటు చేసినా కూడా, కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా, తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, బిసి సంఘం నాయకులు జాజుల లింగం గౌడ్, మహేష్, బిసి సంఘం నేతలు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రొసీడింగ్

**విశ్వ ప్రసాద్ రావు గారి ఆదేశాల మేరకు 5 లక్షల ఇందిరమ్మ ప్రొసీడింగ్ అందించడం జరిగింది**



**నేటి సాక్షి.ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నూర్ నగర్ వార్డ్ నెంబర్ (12) :** ప్రతీ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటుందని అంటూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నూర్ నగర్ వార్డ్ నెంబర్ 12 లబ్ధిదారు తస్లీమ్ బేగం ( సాజిద్) గారిని మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగింది మరియు ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి EX కోఆప్షన్ నెంబర్ ,మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ అసాద్ గారు మరియు NSUI అసెంబ్లీ ప్రెసిడెంట్ నూర్ నగర్ లీడర్ జమీర్ అహ్మద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు నూర్ నగర్ నివాసులు తదితరులు పాల్గొన్నారు

# చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి






- **సమస్యలకు తావు లేకుండా గ్రౌండ్ లెవల్ లో అధికారులు కట్టుదిట్టంగా ఉండాలి**
- **మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, రాజగౌడ్ లతో పాటు రైస్ మిల్లర్ల అసోసియేషన్, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**తడిచిన ధాన్యానికి ప్రత్యేక మిషన్లు**

అకాల వర్షాల ప్రభావంతో తడిచిన ధాన్యాన్ని రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి మండలాలకు ఒక్కో తడి ధాన్యం అరబెట్టే మిషన్ కేటాయించబడిందని చెప్పారు. అవసరమైతే మరో ఏడు మిషన్లకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తడిచిన లేదా రంగు మారిన ధాన్యాన్ని కూడా నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

**వాహనాలు నిలిచిపోతే మిల్లర్లదే బాధ్యత**

ధాన్యం రవాణాలో ఏ అడ్డంకులు వచ్చినా రైతులను ఇబ్బంది పెట్టరాదని మంత్రి స్పష్టంచేశారు. మిల్లర్ల వద్ద వాహనాలు నిలిచిపోతే అది వారి బాధ్యతగా పరిగణిస్తామని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఇన్‌చార్జ్‌లు, అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు.

**సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లు విజయవంతం చేయాలి**

జిల్లా అధికారులు, నిర్వాహకులు, మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు.15 రోజుల్లో మరో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి అప్పటివరకు ఎదురైన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.మొక్కజొన్న రైతుల సమస్యలపై మార్క్‌ఫెడ్ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా జిల్లా మంత్రిగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని, అందరూ కలిసి పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మంత్రి అన్నారు.

**ఎమ్మెల్యేల్ సంజయ్ కుమార్ సూచనలు**

ప్రతి సంవత్సరం ప్యాడీ ఉత్పత్తి పెరుగుతోందని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో వ్యవహరించాలన్నారు. రోజుకు 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, దీన్ని 15 వేల మెట్రిక్ టన్నుల వరకు పెంచితే వేగవంతంగా కొనుగోలు పూర్తవుతుందని సూచించారు. కౌలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు.



**ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ వివరాలు**

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, ఈ సీజన్‌లో మొత్తం 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చని, వర్షాల ప్రభావంతో 4%–%4.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. మొత్తం 436 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో 394 ఇప్పటికే ప్రారంభమయ్యాయని వివరించారు.ఇప్పటివరకు 56 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం కొనుగోలు నమోదైందని, అందులో 28 కోట్ల విలువైన ధాన్యానికి రైతుల వివరాలు నమోదు అయ్యాయని, 7 కోట్ల



రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.

**సెంటర్‌ల వారీగా కొనుగోలు వివరాలు**

మొత్తం 436 సెంటర్లలో 299 ప్యాక్స్ ఆధ్వర్యంలో, 136 ఐకేపీ సెంటర్లలో, ఒకటి మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.ప్యాక్స్ సెంటర్లలో గ్రేడ్-ఏ రకం 1,34,940 క్వింటాళ్లు, సన్న రకం 1,280 క్వింటాళ్లు కొనుగోలు చేశారు.ఐకేపీ సెంటర్లలో 6 లక్షల క్వింటాళ్లలో 1.6 లక్షల క్వింటాళ్ల మాయిశ్చరైజేషన్ పూర్తయ్యింది.ఒక లక్ష క్వింటాళ్లకు నగదు రైతుల ఖాతాల్లో జమ అయిందన్నారు.

**అదనపు కలెక్టర్ బి.ఎస్. లత స్పష్టీకరణ**

ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్‌లు, హార్వెస్టర్లు, యంత్రాలు అన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు.హమాలీల కొరత తలెత్తిన ప్రాంతాల్లో EGS కూలీలను ఉపయోగించి పనులు సజావుగా కొనసాగించాలి అన్నారు. మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ యజమానులు సమన్వయంతో వాహనాల సంఖ్య పెంచి లారీల రవాణా వేగవంతం చేయాలని సూచించారు.జగిత్యాల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖాధికారులు, క్లస్టర్ అధికారులు, ప్యాక్స్ చైర్మన్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆలోచనతో రండి.. అవకాశాలను అందిపుచ్చుకోండి

- **రాష్ట్ర ఎమ్మెస్ అమ్మి కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం:** ఆలోచనతో రండి.. అవకాశాలను అందిపుచ్చుకోండని రాష్ట్ర ఎమ్మెస్ అమ్మి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీమోహన్ అలియాస్ చినబాబు యువతీ యువకులకు పిలుపునిచ్చారు. చినబాబుకు పార్టీ పదవి రావడంతో మండలంలోని తన స్వగ్రామమైన కమ్మపల్లిలో గురువారం చిన్నబాబును యువత, పెద్దలు, గ్రామస్తులు ఘన సన్మానం చేసి తన అభిమానం చాటుకున్నారు ఈ క్రమంలోనే పుష్పగుచ్చాలను అందించి, దుశాలవలతో సన్మానించి, అభినందించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెస్ ఎంఇ లో ఎమ్మెస్సార్ మీ కార్పొరేషన్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతీ, యువకులు స్వచ్ఛందంగా కుటీరం పరిశ్రమలు స్థాపించడానికి మంచి అవకాశాలు ఉన్నాయని, యూటీవోకులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉమ్మడి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువతీ, యువకులను ప్రోత్సహించాలని అవకాశాలు కల్పిస్తున్నారని ఈ



సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని మోహన్ బాబు,జెడిజగన్,నీలకంఠ చౌదరి, రావిళ్ళ గిరిబాబు,జయచంద్ర నాయుడు, సురేష్ నాయుడు, పాలడుగు సాయి, నరేష్, నీలకంఠచౌదరి, చరణ్ లక్ష్మీపతి, దేవేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



- **స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందు చర్యలు తీసుకోవాలి.**
- **గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం.**

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇల్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్దిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో పనులు మొదలు పెట్టడం లేదని తెలుపుతూ తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మా5పాడుతూ... జిల్లాలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదలయ్యేలా అదిరే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటుకలు తయారు చేసే యాజమాన్యాలకు లాభార్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
14 నవంబర్ 2025



# వినాయక సాగర్, గ్లో గార్డెన్ లోనికి ప్రవేశ రుసుము వసూలు



- **3.10లక్షలు పలికిన వినాయక సాగర్, గ్లో గార్డెన్ ప్రవేశరుసుము.**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కరకంబాడి రోడ్డులోని బొంతాలమ్మ గుడి వద్ద ఉన్న వినాయక సాగర్ పార్కు, గ్లో గార్డెన్ ప్రవేశరుసుము వసూలుకు వేలంలో 3,10,666 రూపాయలు పలికిందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు.. కరకంబాడీ మార్గంలోని వినాయక సాగర్, గ్లో గార్డెన్ లోనికి ప్రవేశ రుసుము వసూలు చేసుకొనే హక్కులు కొరకు, వినాయక సాగర్ పార్కులోని గేమ్ జోన్ నిర్వహణకు, వినాయక సాగర్ పార్కునకు, స్విమ్మింగ్ పూల్ కు మరియు బొంతాలమ్మ గుడి ప్రక్కన నిర్మించిన షాపులకు వచ్చు సందర్శకుల నుండి పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు కొరకు, వినాయక సాగర్ పార్కులోని స్విమ్మింగ్ పూల్ నిర్వహణ కొరకు మూడు సంవత్సరముల కాలమునకు లీజు పద్ధతిపై ఇచ్చుటకు సీల్డ్ టెండరు, బహిరంగ వేలమును కమిషనర్ సమక్షంలో గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేలంలో గేమ్ జోన్ నిర్వహణకు ఎవ్వరూ ఆసక్తి చూపనందున, పార్కు వద్ద గల స్విమ్మింగ్ పూల్ నిర్వహణకు బహిరంగ వేలమునకు ఒక్క టెండరు మాత్రమే వచ్చినది, సదరు టెండరు గెజిట్ లోని నిబంధనలకు లోబడి రానందున వాయిదా వేయడమైనట్లు తెలిపారు. వినాయకసాగర్ పార్కు మరియు గ్లో గార్డెన్ ప్రవేశరుసుము వసూలుకు శరవణ కుమార్ 3.10 లక్షల రూపాయలతో హెచ్చు పాటదారుడుగా నిలిచారు. వినాయక సాగర్ పార్కు, స్విమ్మింగ్ పూల్, షాపింగ్ కాంప్లెక్స్ వచ్చు సందర్శకుల నుండి పార్కింగ్కు టెండరు, బహిరంగ వేలము నందు హెచ్చు పాటదారుడుగా 1.35 లక్షల రూపాయలతో కృష్ణారెడ్డి హెచ్చు పాటదారుడు నిలిచారు. ఇందులో హెచ్చు పాటదారులైన వారికి కేటాయించారు. ఈ వేలం పాటలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్. కె.. బాబు, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన ముందస్తు బాలల దినోత్సవ సంబరాలు




- **జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో అంబరాన్ని అంటిన ముందస్తు బాలల దినోత్సవ సంబరాలు "**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ – ఐఐటీ అకాడమీలో బాలల దినోత్సవం ముందస్తుగా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు పూజా కార్యక్రమంతో ప్రారంభించి, విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల అలం కరణలతో పండుగ వాతావరణాన్ని సంతరి ంచుకుంది. విద్యార్థులు తమ ప్రతిభను వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు, వేషధారణ పోటీలు ద్వారా ప్రదర్శించారు. "90's Kids అనే ప్రత్యేక స్కిట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ కాలపు బాల్యస్మృతులు, ఆటలు, పాఠశాల జీవితం అందరికీ మధురానుభూతి కలిగించాయి. అలాగే విద్యార్థులు వివిధ రకాల గెటప్‌లలో ఆకట్టుకున్నారు ౹ పుష్పాలు, దేవతలు, జంతువులు, పక్షులు, కార్టూన్ పాత్రలు, పోలీసు, డాక్టర్, లాయర్, భారత్ మాత, సైనికుడు, రైతు మరియు మరెన్నో రూపాల్లో తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ లిశ్రీ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "బాలలే దేశ భవిష్యత్తు, వారి కలలు ఈ దేశానికి దిశానిర్దేశం చేస్తాయి. మన పాఠశాలలో ప్రతి విద్యార్థి ఒక ప్రతిభావంతుడే. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించాలి అని అన్నారు. "పిల్లలలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి ఉత్సవాలు ఎంతో సహాయకారం. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలిసి ప్రతి చిన్నారి లోని ప్రతిభను గుర్తించి, దాన్ని ప్రోత్సహించాలి అని అన్నారు. అదే విధంగా భవిష్యత్తులో డాక్టర్, ఇంజనీర్, శాస్త్రవేత్త, క్రీడాకారుడు, కళాకారుడు, సైనికుడు – ఏ రంగంలో ఉన్నా, నిజాయితీ, కృషి, శ్రమతో ముందుకు సాగితే విజయం నిశ్చయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు , శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్రెడ్డి రాంరెడ్డి నగర్‌లో సీసీ రోడ్ పనులకు శ్రీకారం

- **14 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభం.**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 13 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ గ్రామ పరిధి మల్రెడ్డి రాంరెడ్డి నగర్ కాలనీ రోడ్ నంబర్–2లో సీసీ రోడ్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు రూ. 14 లక్షల జనరల్ ఫండ్స్‌తో చేపట్టబడ్డాయి. కాలనీ వాసులతో కలిసి సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యం చెయ్యడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,కాలనీలలో అంతర్గత రోడ్లు మరియు మెయిన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా సీసీ రోడ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,మహేశ్వరం ఇన్‌చార్జ్ కే.ఎల్.ఆర్, పారిజాత నరసింహ్మారెడ్డి,మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డీఈ, ఏఈలకు కాలనీ వాసుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి, జగన్నాథం, యాదగిరి, పోతులూరి చారి, మనోహర్ రెడ్డి, వెంకటరమణ, బాషా వెంకటేశ్వర్లు, అశోక్ చారి, మహేష్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు

# నిర్మాణంలో ఉన్న పనులు సకాలంలో పూర్తిచేయాలి



- **జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**
- **విభాగాల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లాలని ఆదేశాలు**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఫారెస్ట్, పంచాయతీరాజ్, రోడ్డు భవనాలు, నీటిపారుదల శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో నిర్మాణంలో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

**ఫారెస్ట్ శాఖతో సమన్వయం కీలకం**

ఫారెస్ట్ అనుమతులు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.

విభిన్న శాఖలకు కేటాయించిన ప్రాజెక్టులు, రహదారుల పనులు ఫారెస్ట్ అధికారులతో చర్చించి అడ్డంకులు తొలగించాలన్నారు. ప్రతి పనికి నిర్దేశిత గడువు ఉండగా, దానిని కట్టుదిట్టంగా పాటించాలన్నారు.

**రోడ్డు, ప్రాజెక్టులపై సమీక్ష**

సమీక్ష సందర్భంగా కలెక్టర్ పంచాయతీరాజ్ శాఖకు చెందిన 3 రహదారులు, రోడ్డు భవనాల శాఖకు చెందిన 3 రహదారులు, నీటిపారుదల శాఖకు చెందిన 3 ప్రధాన ప్రాజెక్టుల పురోగతిని వివరంగా పరిశీలించారు. వాటిలో రోల్లవాగు, మత్రివాగు, వత్రివాగు ప్రాజెక్టులు ముఖ్యమైనవని, వీటి పనులు వేగవంతంగా సాగాలన్నారు. పనుల నాణ్యత, వేగం రెండింటినీ సమానంగా కాపాడుతూ ప్రతి దశను పర్యవేక్షించాలని సూచించారు.

**అధికారుల సమన్వయమే ఫలితం**

అభివృద్ధి పనులు విజయవంతం కావాలంటే అన్ని శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫీల్డ్ లెవెల్ అధికారులు ప్రతిరోజూ సైట్‌లను సందర్శించి పనుల పురోగతిని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని చెప్పారు. జిల్లా పరిపాలన లక్ష్యం ౹ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సమయానికి అందించడమేనని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్, జిల్లా ఫారెస్ట్ అధికారి రవి ప్రసాద్, పంచాయతీరాజ్ ఈఈ లక్ష్మణరావు, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఈఈ రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హలో బీసీ...చలో కామారెడ్డి సభను విజయవంతం చేయాలి

**ధర్మ సమాజ పార్టీ నాయకులు గద్దల సైదులు మహరాజ్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** జెఏసి నాయకులు జస్టిస్ ఈశ్వరయ, మాజీ ఐఏఎస్ చిరంజివులు, ధర్మ సమాజ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 15న శనివారం కామారెడ్డిలో ఈనెల 15న జరుగుతున్న బీసీ ఆక్రోష సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలందరూ తరలిరావాలని ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు గద్దల సైదులు మహరాజ్ కోరారు. ఈ సందర్భంగా గురువారం దామచర్ల మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల నాయకులు మేష నాయక్, మల్లికార్జున్, రామ్ కుమార్, దేవేందర్, సైదులు, సత్యం, మహేష్, లక్ష్మణ్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి. కార్తిక. వనభోజనాలు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 13 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని, నవంబర్ 13 గాజులరామారం భారత్ పెట్రోల్ బంక్ పక్కన ఈ నెల 16వ తేదీ ఆదివారం భారీ స్థాయిలో రెడ్డీ కార్తీక వనభోజనాలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకుల్లో ఒకరైన గంటా శివారెడ్డి మాట్లాడుతూ "ఇది మా వనభోజనాల రెండో సంవత్సరం. గతసారి లాగే ఈసారి కూడా మరింత పెద్ద ఎత్తున నిర్వహించనున్నాం. సుమారు 4,000 నుండి 5,000 మంది వరకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. ప్రతి ఏడాది కార్తీక మాసం సందర్భంగా రెడ్డి వర్గీయులు కుటుంబ సమేతంగా పాల్గొని, సాంస్కృతిక కార్యక్రమాలు, భోజనాలతో ఆనందంగా గడిపే ఈ వనభోజనాలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి.**



**నేటి సాక్షి వికారాబాద్:** జిల్లా లో జాతీయ లోక్ ఆధాలాత్ సదివినియోగం చేసుకోవాలని ఎస్పి ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్–అదాలత్ అనేది ఒక మంచి అవకాశం, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదు ర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా లోక్ అదాలత్ దోహ దపడు తుందని, ఈ నెల 15 వ తేది వరకు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. రాజీ పడదగిన కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్–అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాద్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్–అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది.

# సిసి రోడ్ పనులు ప్రారంభించిన బిజెపి నాయకుడు రావుల శేషగిరి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 13 :** కుత్బుల్లాపూర్ నియోజవర్గం రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ పరిధిలో సిసి రోడ్ పనులను ప్రారంభించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో నవాబ్ భాయి, సుంకారి చందు, ఉపేందర్ రెడ్డి, గూడం నరసింహ, చిన్న గౌడ్, చంద్ర గౌడ్, సతీష్, గౌస్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు